అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పడవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 221 | 20-09-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం.
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

2లో

కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు.

## ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

- తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారు
- ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారు..
- ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం
- పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్

ప్రజాస్వామ్యంలో ఇష్టం వచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు.

వార్త 2లో



## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు.

వార్త 2లో



## కావాలనే నాపై దుష్ప్రచారం

ఇలాంటి ప్రచారాలను నమ్మొద్దు

ఒకవేళ ఏ నిర్ణయమైనా తీసుకుంటే చెప్పే దమ్ముంది..

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



కొందరు కావాలనే పని కట్టుకుని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, ఒకవేళ ఏ నిర్ణయమైనా తీసుకుంటే వెంటనే చెప్పే ధైర్యం తనకు ఉందని చెప్పారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణయం తీసుకోవడం లేదని, కొందరు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఒక సామాజిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఏపీలోని గుంటూరు వెళ్లిన ఆయన, శుక్రవారం ఉదయం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## చిక్కుల్లో రాహుల్‌గాంధీ

ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి.



వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

అభివృద్ధే నా లక్ష్యం

కడియం శ్రీహరి

వార్త 2లో

## తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

- పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ
- సీఎం రేవంత్‌రెడ్డి





దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు.

వార్త 2లో

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు

### కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం.

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత– చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదోవంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు. పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీ శ్‌రా వు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50 శాతం అధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారుతున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

### తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారు

### ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారు..

### ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం

### పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయనలాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధికారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

# తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

### పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం

### భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి

### హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర

### 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ

### సీఎం రేవంత్‌రెడ్డి

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

### 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

### సీబీఐకి అప్పగించాలని ఆలోచన

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# అరచేతిలో వైకుంఠం చూపించి.. ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

### మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు

### అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు. ముఖ్యమంత్రి అన్న తిరుపతి రెడ్డి దుర్గం చెరువుల ఇల్లు కడితే హైడ్రా బుల్డోజర్ ఎందుకు పోదని నిలదీశారు. చెరువుల్లో ఇండ్లు కట్టుకున్న మంత్రుల జోలికి హైడ్రా పోవడం లేదని మండిపడ్డారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డి సొంత ఇల్లు రెడ్డి కుంటలో ఉన్నది నిజం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటేస్తే మీ వేలుతో మీ కంటినే పొడుచుకున్నట్టు అవుతుందని సూచించారు. వంద రోజుల్లో అన్ని హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ దారుణంగా తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంట్లో ఉన్న ఇద్దరు వృద్ధులకు పెన్షన్, ఆడబిడ్డలకు నెలకు 2,500 ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది అని కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించింది. కళ్యాణ లక్ష్మి కింద కేసీఆర్ కేవలం లక్ష రూపాయలు ఇస్తున్నారని, మేం అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు మాటలు చెప్పారని గుర్తుచేశారు. చదువుకునే ఆడపిల్లలకి స్కూటీలు ఇస్తామన్నారు. స్కూటీలు లేవు కానీ కాంగ్రెస్ నేతల లూటీ మాత్రం ఆగడం లేదని కేటీఆర్ విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేమని ఎద్దేవా చేశారు. హైదరాబాదులోని బస్తీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ తమ ఇంటిని కూలగొడుతుందో అని భయంతో బతుకుతున్నారు. తన ఇల్లు కూలగొడతారన్న భయంతో కూకట్ పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్న పదేళ్లు ఏ రోజూ పేదోడి ఇంటిని కూలగొట్టలేదు.కసులకు భయపడితే లీడర్లు కాలేరు. న్యాయం కోసం ధర్మం కోసం కొట్లాడాలి. 420 హామీల అమలు ఎప్పుడు అని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మను గెలిపించుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు అందరి మీద ఉంది. చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ముస్లిం మంత్రి గానీ, ముస్లిం ఎమ్మెల్యే గాని, ముస్లిం ఎమ్మెల్సీ గాని లేరు. అమీర్ అలీ, అజారుద్దీన్‌లకు టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది. తాను మోడీ దగ్గర స్కూల్‌కు, చంద్రబాబు దగ్గర కాలేజీకి వెళ్లి, రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నా అని రేవంత్ చెప్పుకుంటున్నాడు. కేసీఆర్ దగ్గర హైస్కూల్ చదువుతుంటే ఫేయిల్ అయిండని పార్టీ నుంచి వెళ్లగొట్టారు. ఆ విషయాన్ని రేవంత్ గమనించాలని కేటీఆర్ సూచించారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా

### అభివృద్ధే నా లక్ష్యం... కడియం శ్రీహరి

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో కలిసి తాను పని చేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దేవాదుల కాల్వలు బాగు చేయాలని సీఎం రేవంత్‌ను కోరానన్నారు. అలాగే స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నిధులు సైతం అందించారని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శుక్రవారం నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్‌లో పైవిధంగా స్పందించారు. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించాయి. ఆ క్రమంలో నియోజకవర్గంలోని ఓటర్లు.. కడియం శ్రీహరి రాజీనామా చేయాలంటూ పోస్టు కార్డుల ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. మరోవైపు.. నియోజకవర్గంలో ఎక్కడా యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రాజీనామా చేయాలంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రైతులు సైతం డిమాండ్ చేస్తున్నారు.

# నిరుద్యోగులే కాంగ్రెస్ పద్దరు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీని నిరుద్యోగులే పనిపడ్డరు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల చేతితో కాంగ్రెస్ ప్రభుత్వానికి పరాభవం తప్పదని హెచ్చరించారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ను వనస్థలిపురం ఏరియాలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఇప్పుడే వనస్థలిపురం ఏరియా హాస్పిటల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న అశోక్ సర్‌ని పరామర్శించి వచ్చాను. ఆయన గత ఐదు రోజులుగా దీక్ష చేస్తున్నా ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదు. ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తున్నది. ఆయన డిమాండ్లు అసాధ్యమైనవి కానే కావు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలలో కనీసం ఈ దసరాకు 50,000 ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వమని కోరుతున్నాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకేమైనా ఫరవాలేదు తన పంతం నెగ్గాలి అన్న ధోరణిలో కొనసాగుతోంది.

అక్షరకలం

# దేశంలో నీటియాజామన్య లోపం

## ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి

**న్యూఢిల్లీ**

వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతలను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోడీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండు కుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందిం చాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# ఫ్రీ మార్కెట్ అభూత కల్పన

## ఇబ్బడిముబ్బడి దిగుబడులతో నష్టాలు

## ఆంక్షలు విధించుకుంటేనే పురోగతి

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జటిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. యూరియా కొరతతో రైతులు ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో చూస్తున్నాం. ఇదంతాదూరదృష్టి లోపంగానే చూడాలి. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్న పుటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణమిదేనని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ప్రజలంతా మళ్లీ ఉపాధి వదులకుని గ్రామాలకు తరలారని, వారిని ఆదరించి వ్యవసాయం వైపు మళ్లించాలని అన్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయంరంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే



మంచిదని అంటున్నారు. తెలంగాణలో ఇలాంటి యూనిట్లు పెట్టేవారిని ప్రోత్సహిం చాలని ప్రభుత్వం నిర్ణయించింది. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలి. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీనికి తాజా ఉదాహరణ కంది, మిర్చి పంటలే. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు.

# నెగెటివ్ ఎనర్జీని వదిలించుకోవాలి!

## (ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల,**

మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు. రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ... నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తు న్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ఠ వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారో గ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

# ప్రభుత్వరంగ సంస్థల అమ్మకంతో దెబ్బ

## ఉపాధిరంగాలపై తీవ్ర ప్రభావం

**ముంబై,అక్షరకలం ప్రతినిధి**

ఇప్పట్లో మన ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా కానరావడం లేదు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య తీవ్రం అవుతున్నా... అందుకు తగగిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికితోడు ప్రభుత్వం రంగ సంస్థలను అప్పనంగా అమ్మేయడంతో ఈ సమసయమరితం తీవ్రం కాబోతున్నదన్న భయాలు వస్తున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం ఎక్కడా తగ్గడం లేదు. దీంతో కార్పోరేట్లు మరింత బలపడుతున్నారు. దేశీయంగా ఉపాధి అవకాశాలు పెంచుకుంటూ..ఉత్పత్తి రంగాలకు ఊతమిచ్చేలా సాగాల్సిన ఆలోచన చేయడం లేదు. ఇప్పటికే రెండుకోట్ల మందికి ఉపాధి గల్లంతయ్యిందన్న వార్తలు వస్తున్నా అది అంతకుమించి ఉంటుందని అంటున్నారు. కరోనాకు ముందే మన ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగా ఉంది. వస్తూత్పత్తి పెరిగినా.. ధరల పోటు తప్పలేదు. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో జీవన శైలిపై తీవ్ర ప్రభావం చూపు తోంది. దేశంలో ఆటోమొబైల్ రంగ క్షీణత అన్నది నిరుద్యోగాన్ని పెంచే చర్యగా చూడాల్సి ఉంది. కంపెనీలు అమ్మకాలు లేకుండా మూతపడితే నష్టమని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్థిక పునరుత్తేజానికి, వృద్ధిరేటును పెంచడానికి నవతరం సంస్కరణలు అవసరమని తెలిపారు. విద్యుత్తు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల రంగాల సమస్యలు సత్వరం పరిష్కరించాల్సి ఉందని, ప్రైవేటు పెట్టుబడులు పెరిగేందుకు సరికొత్త సంస్కరణలు అవసరమని తెలిపారు. ప్రైవేటురంగ విశ్లేషకుల నుంచి వృద్ధిరేటు అంచనాలు వేర్వేరుగా ఉంటున్నాయని, వీటిల్లో చాలావరకు ప్రభుత్వ అంచనాల కంటే తక్కువగా ఉంటున్నాయని అప్పట్లో పదేపదే ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామరాజన్ గుర్తు చేశారు. ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని, పరిష్కారానికి నూతన సంస్కరణలు అవసరమని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూర్వ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చేసిన హెచ్చరికలు పట్టించుకోలేదు. మొత్తం మీద ఆర్థిక వ్యవస్థ మందగమనం తీవ్ర ఆందోళనకరమని అన్నారు. వివిధ రంగాలు ఇబ్బంది పడుతున్నా, వాహన రంగం మాత్రం రెండు దశాబ్దాల్లోనే ఎన్నడూ లేనంత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సంగతి విదితమే. వాహన, అనుబంధ రంగాల్లో వేలసంఖ్యలో ఉద్యోగాలు తొలగిస్తున్నారని, స్థిరాస్తి రంగంలో అమ్ముడుకాకుండా నిర్మాణాలు భారీగా మిగిలిపోతున్నాయని, ఎఫ్‌ఎంసీజీ రంగంలో విక్రయాలు తగ్గుతున్నాయనే ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆయా రంగాల నుంచి ఉద్దీపనల కోసం విజ్ఞప్తులు అధికమవుతున్నాయని రాజన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కంటే వృద్ధిరేటును మరో 2-3 శాతం పెంచాలంటే, ఏ విధంగా దేశాన్ని ముందుకు నడిపించాలనే విషయంపై అవగాహన ఉండాలి. విద్యుత్తు, ఎన్‌బీఎఫ్‌సీ రంగాల్లో సత్వరం సమస్యలు పరిష్కరించాలి. ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు వచ్చేలా దీర్ఘకాలిక దృక్పథం కలిగిన సంస్కరణలూ కావాలి. ప్రోత్సాహకాలు, ఉద్దీపనలు తాత్కాలికంగా మాత్రమే ఉపకరిస్తాయి. జీడీపీని మనం ఎలా గణిస్తున్నామో, స్వతంత్ర నిపుణుల పర్యవేక్షణ ఉండాలని విశదీకరిం చారు. గత ఆర్థిక సంక్షోభంతో పోలిస్తే, ప్రస్తుతం అంతర్జాతీయంగా బ్యాంకుల స్థితి బాగానే ఉందని రాజన్ తెలిపారు.2008లో పరపతి విధానం కీలకమైంది. ఇప్పుడు మెరుగైన విధానం కాదు, ప్రత్యేక విధానం కావాలి.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**సూర్యాపేట,**

ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

## చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్,**

క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేపథ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూరగాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతుకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మంటకలిసిన మానవత్వం

## వృద్ధురాలి మృతదేహాన్ని అడవిలో వదిలేసిన 108 సిబ్బంది

**నాగర్‌కర్నూల్,**

సమాజంలో రోజురోజుకూ మానవత్వం మంటకలిసిపోతుంది. ఈ కోవలోనే ఓ వృద్ధురాలి మృతదేహాన్ని నట్టఅడవిలో 108 సిబ్బంది వదిలేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది. కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.

# టీడీపీలోకి వైసీపీ ఎమ్మెల్యే

## సీఎం చంద్రబాబు సమక్షంలో చేరే అవకాశం

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

వైసీపీ ఎమ్మెల్యే ఒక్కొక్కరూ టీడీపీ గూటికి చేరుతున్నారు. ఈనేపథ్యంలోనే ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ముగ్గురు వైసీపీ ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ, మర్రి రాజశేఖర్.. శుక్రవారం అమరావతిలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి సీఎం చంద్రబాబు నాయుడు కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించనున్నారు. అయితే ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు ఇప్పటికే వైసీపీతోపాటు అనుభవిస్తున్న పదవులకు సైతం రాజీనామా చేశారు. కానీ వీరి ఎమ్మెల్సీ రాజీనామాలపై శాసనమండలి చైర్మన్ ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం వైసీపీని ఒకొక్కరుగా వీడుతున్నారు. ఆ జాబితాలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన విజయసాయిరెడ్డి సైతం ఉన్నారు. ఆయన ఆ పదవికే కాదు.. రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అలాగే వైసీపీ నుంచి రాజ్యసభకు వెళ్లిన పలువురు ఎంపీలు సైతం పార్టీతోపాటు ఆ పదవికి సైతం గుడ్ బై చెప్పేశారు. ఆ జాబితాలో తాజాగా ఈ ముగ్గురు ఎమ్మెల్సీలు చేరారు.

# సీఐడీ అదుపులో ఆర్డీవో మురళి

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

మదనపల్లె పూర్వ ఆర్డీవో మురళిని తిరుపతి సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టరేట్లో ఫైల్స్ దహనం కేసులో మురళికి సుప్రీం కోర్టు నిన్న (గురువారం) బెయిల్ రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో శుక్రవారం మురళిని సీఐడీ పోలీసులు అదుపులోకి తీసుకుని తిరుపతి పద్మావతిపురంలోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. రెవెన్యూ ఫైళ్ల దహనంపై దాదాపు ఆరు గంటల పాటు మురళిని సీఐడీ అధికారులు విచారించారు. అనంతరం అతడిని చిత్తూరు కోర్టుకు తరలించారు. ఈకేసులో ఏ2గా ఉన్న మురళి.. మదనపల్లె ఆర్డీవోగా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల ఫ్రీహోల్డ్‌లో అనేక అక్రమాలు చేసినట్లు సీఐడీ తేల్చింది. మొత్తం 48,360 ఎకరాల్లో, సుమారు 22,523 ఎకరాలు విధి విధానాలకు విరుద్ధంగా అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించింది. ప్రభుత్వ మార్పు తరువాత, ఈ అక్రమాలకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయాలనే ఉద్దేశంతో ఏ1 గౌతమ్ తేజ్, ఏ3 వి. మాధవరెడ్డి, ఏ4 తుకారాంలతో కలిసి కార్యాలయానికి నిప్పు పెట్టించినట్లు విచారణలో సీఐడీ అధికారులు తేల్చారు. కాగా.. గతేడాది ఫైళ్ల దహనం కేసులో ఏ2 నిందితుడుగా మురళిపై కేసు నమోదు అయ్యింది. ముందస్తు బెయిల్ కోసం మురళి హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు తిరస్కరించింది. దీంతో సుప్రీం కోర్టు వెళ్లి మధ్యంతర బెయిల్ పొందారు మురళి. అయితే గత జులై 8న తిరుపతిలో మురళిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. కానీ.. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఉందని వెంటనే విడుదల చేశారు. ఈ క్రమంలో తాజాగా మురళి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు రద్దు చేయడంతో.. వెంటనే అతడిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు.

# అక్రమ మైనింగ్‌పై సుప్రీం కీలకతీర్పు

## మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

ఓబుళాపురంలో గాలి బ్రదర్స్ అక్రమమైనింగ్‌పై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మైనింగ్ సరిహద్దుల ఖరారుపై జస్టిస్ సుధాంశు ధులియా నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ధర్మాసనం ఏర్పాటు చేసింది. అక్రమమైనింగ్‌పై మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ప్రత్యేక కమిటీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను జనవరికి వాయిదా వేసింది సుప్రీం. గాలి బ్రదర్స్‌కు అనుకూలంగా జగన్ హయాంలో ఇచ్చిన అఫిడవిట్‌ను ఏపీ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. గాలి బ్రదర్స్ మైనింగ్ చేసుకోవడానికి అనుమతించవచ్చంటూ 2022లో జగన్ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. సరిహద్దు వివాదం ముగిసిందని, మైనింగ్ కొనసాగించడానికి గాలి బ్రదర్స్‌కు అనుమతి ఇవ్వాలని జగన్ సర్కార్ అఫిడవిట్‌లో పేర్కొంది. దాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అమెకస్ క్యూరీ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో అమెకస్ క్యూరీ నివేదికను పరిగణలోకి తీసుకొని జగన్ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు కోర్టుకు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూత్రా, గుంటూరు ప్రమోద్ కుమార్ తెలిపారు. ఏపీ, కర్నాటక సరిహద్దుల మధ్య వివాదాన్ని తనకు అనుకూలంగా మలుచుకొని అక్రమంగా వేలాది టన్నులు ఇనుప ఖనిజాన్ని తవ్వి ఎగుమతి చేశారు గాలి బ్రదర్స్. ఈ క్రమంలో గాలి బ్రదర్స్‌కు వ్యతిరేకంగా గతంలో ఏపీ ప్రభుత్వం పిటీషన్ దాఖలు చేసింది. ఈ పిటీషన్‌పై గత 15 ఏళ్లుగా సుప్రీంలో విచారణ కొనసాగుతోంది.




**ఫారం-7**

(చట్టం-30/2013లోని సెక్షన్ 19(1) లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం.

రెవిన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ)

**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం.78/2025 తేదీ: 17.09.2025.

జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.జి4/2192/2025 తేదీ:11.09.2025 ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), యాదాద్రి భువనగిరిఫైల్ నెం. ఎ/32/2025, తేదీ:10.09.2025.

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ (యం) మండలం పనకబండ గ్రామములో విస్తీర్ణం ఎ.3.04 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూర్ (యం) మండలం పనకబండ గ్రామంలో విస్తీర్ణం ఎ.3.04 1/2 గదుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైనందున ఈ క్రింద చూపిన విధంగా భూసేకరణ నిమిత్తం (డిక్లరేషన్) జారీచేయనైనది.

**షెడ్యూలు**

జిల్లా: యాదాద్రి భువనగిరి మండలం:మోత్కూర్ (యం) గ్రామం:పనకబండ

| సర్వే నెం/ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు / కట్టడములు |
|---|---|---|---|---|
| 28 ఖుష్కి/పట్టా 0.01 1/2 | దేవరపల్లి రాములమ్మ భర్త ప్రతాప్ రెడ్డి | దేవరపల్లి రాములమ్మ భర్త ప్రతాప్ రెడ్డి | 0.01 1/2 | - |
| 38 ఖుష్కి/పట్టా 0.07 1/2 | పోలేపల్లి నర్సయ్య తండ్రి లచ్చయ్య | పోలేపల్లి నర్సయ్య తండ్రి లచ్చయ్య | 0.07 1/2 | - |
| 43 ఖుష్కి/పట్టా 0.02 1/2 | తనుబొద్ది రాజశేఖర్‌రెడ్డి తండ్రి వెంకట్‌సుబ్బారెడ్డి | తనుబొద్ది రాజశేఖర్ రెడ్డి తండ్రి వెంకట్‌సుబ్బారెడ్డి | 0.01 1/4 | - |
| | పీసాటి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | పీసాటి చంద్రశేఖర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి | 0.01 1/4 | - |
| 47 ఖుష్కి/పట్టా 1.27 1/2 | చింతపల్లి లింగారెడ్డి తండ్రి రంగారెడ్డి | చింతపల్లి లింగారెడ్డి తండ్రి రంగారెడ్డి | 0.33 3/4 | - |
| | చింతపల్లి విజయ భర్త మహిపాల్ రెడ్డి | చింతపల్లి విజయ భర్త మహిపాల్ రెడ్డి | 0.33 3/4 | - |
| 48 ఖుష్కి/పట్టా 0.05 | చింతపల్లి మహిపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | చింతపల్లి మహిపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | 0.05 | - |
| 49 ఖుష్కి/పట్టా 1.00 1/2 | చింతపల్లి మహిపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | చింతపల్లి మహిపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | 1.00 1/2 | - |
| | | మొత్తము : | 3.04 1/2 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునారావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళనందు చూసుకొనవచ్చును.

ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా.

అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి

జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO, 619/LA/PP-Publicasion/2025-26

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అసెంబ్లీకి రానినేతలు అవసరమా ? --

తెలుగు రాష్ట్రాల్లో చాలా విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అధికారం కోల్పోవడంతో విమర్శలే లక్ష్యంగా విపక్షంలో ఉన్న పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప అసెంబ్లీకి రానని ఎపిలో విపక్ష వైకాపా అధినేత జగన్ మొండిపట్టుతో ఉన్నారు. విపక్ష హోదా ఇవ్వండి అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. ఇక తెలంగాణలో విపక్ష హోదా ఉన్నా కెసిఆర్ అసెంబ్లీకి రావడం లేదు. అధికారం ఉంటే తప్ప అసెంబ్లీలో అడుగు పెట్టేది లేదన్న ధోరణిలో ఉన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకున్న తరవాత అసెంబ్లీకి రావాల్సిందే. సమస్యలపై చర్చించాల్సిందే. అలా కాకండా జీతభత్యాలు మాత్రం ఠంచనుగా ఎత్తుకుంటున్నారు. ప్రజల సొమ్ము తింటున్న ఈ ఇద్దరు నేతలు ఇంత బాధ్యతారహితంగా ఉంటున్నారు. ఇలాంటి సమయాల్లో చట్టప్రకారం ఏం చేయాలన్నది ఆలోచన చేయాలి. ఇలాంటి వారిపై కొరడా ఝులిపిం చాలి. వారిని ఎమ్మెల్యేలుగా అనర్హులను చేయాలి. మళ్లీ ఎన్నుకోకుండా చూడాలి. ఇకపోతే అధికారంలో ఉండగా అప్పులు చేసి, విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ఈ ఇద్దరూ కలిసి అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇప్పుడేమో ఉన్న ప్రభుత్వాలు అప్పులు చేస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. నిజానికి వీరు ఎందుకు అప్పులు చేశారు.. ఎందుకు దివాళా తీయించారన్న దానికి సమాధానం లేదు. దేశంలో బహుశా ఇంతగా అప్పుల బారినపడ్డ రాష్ట్రాలు లేవేమో. అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణను పాటించలేదు. దీంతో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తూ అనుత్పాదక రంగాలకు విపరీతంగా దుబారా చేసారు. వీటినే అభివృద్ధి, సంక్షేమం అంటూ ఓటు బ్యాంకును పటిష్టం చేసుకునే పనిలో ఉన్నాయి. ఆర్థిక క్రమశిక్షణతో పాటు, రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టి కరచిపోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ప్రధానంగా అభివృద్ధి పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ అప్పుల నుంచి బయటపడే మార్గాలు కూడా కనిపించడం లేదు. అలాగే అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇరు తెలుగు రాష్ట్రాల్లో విపక్షాలను దెబ్బతీయడం, విమర్శలను సహించక పోవడం వంటి చర్యలతో ఇద్దరు సిఎంలు నిరంకుశంగా పనిచేయడం ద్వారా తెలుగు రాష్ట్రాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అలాంటి రాష్ట్రాలను గాడిలో పెట్టాల్సిన ప్రస్తుత సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు మరిన్ని అప్పులు చేస్తున్నారే తప్ప ఆలోచన చేయడం లేదు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ప్రజల్లో పలచన అయి, అధికారం కోల్పోయి, అసెంబ్లీకి రానని మంకు పట్టుతో ఉన్నారు. పార్టీలను అణగదొక్కడంలో కెసిఆర్ చేసిన కృషి ఇప్పుడు ఆయనకే ఎదురు తిరిగింది. కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయాలన్న కుట్రతో చేసిన ప్రయత్నాలు బెడిసి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా చేశారు. దీంతో ఆయనా అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారు. కాంగ్రెస్, బిజెపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు ఫలించలేదు. వారి దెబ్బకు బిఆర్ఎస్ ఉనికిలేకుండా పోయింది. ఇలాంటి రాజకీయ నేతలు అవసరమా అన్నది ప్రజలు ఆలోచనచేయాలి. నిజాయితీ లేని రాజకీయ నేతలను పక్కన పెట్టడం నేర్చుకోవాలి. అసెంబ్లీకి రాని నేతలు ప్రజలకు ఏం సేవ చేస్తారో చూస్తున్నాం. అధికారంలో ఉన్నా మేలు చేయలేదు. విపక్షంలో ఉన్నా మేలు లేదని కెసిఆర్, జగన్‌లు నిరూపించారు. బెంగాల్లో కమ్యూనిస్టులు ఇదే ధోరణిలో 30 ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను,ఆకాంక్షలను పట్టించుకోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా ఇప్పుడు అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులుతున్నాయి. బిజెపి అక్కడ చేస్తున్న పోరాటానికి ప్రజలు మద్దతు పలుకుతున్నారు. నిరాశా నిస్పృహలతో ఉన్న మమతా బెనర్జీ బిజెపి నేతలపై దాడులకు దిగుతోంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదు. అది గుర్తించకపోతే మనుగడ సాగించడం కూడా అంతే కష్టం. ప్రజల మనసెరిగి ముందుకు సాగితే ఎంతకాలమైనా ప్రజలు ఆదరిస్తారు. తెలంగాణల కూడా తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ప్రతిపక్ష పాత్రకే పరిమితం అయ్యారు. ఇలాంటి దుస్తితి ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. పశ్చిమబెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఏ తప్పు చేశారో తెలంగాణలో కూడా కేసీఆర్ అదే తప్పు చేసారు. పశ్చిమ బెంగాల్‌లో బలంగా ఉన్న వామపక్షాలను మమతా బెనర్జీ బలహీనపరిచారు. ఎపిలో కూడా జగన్ టిడిపిని తిట్టడం,కేసులు పెట్టడం, లేపేయడం వంటి చర్యలకు ప్రోత్సాహం ఇవ్వడం తో ప్రజలు తిరిగి టిడిపిని ఎన్నుకున్నారు. ప్రజలు మెచ్చేలా పాలన అందించినంతవరకు పాలక పార్టీకి దిగులు లేదు. అయితే ఇది విస్మరించి వ్యహరించడంవల్ల ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జగన్, కెసిఆర్‌లు గడ్డు పరిస్థితులను ఎదుర్కొం టున్నారు. వారు అసెంబ్లీకి వచ్చి తమ హయాంలో మంచిచేస్తే మంచిని చెప్పాలి. విపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలి.



సమస్యలపై నిలదీయాలి. కానీ అధికార పక్షం ఎదురుదాడిని తట్టుకోలేక భయంతో అసెంబ్లీకి ముఖం చటేస్తున్నారు. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతోంది. బీజేపీ ఇంతలా బలం పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించడంలేదు. బిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వా మ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. అసెంబ్లీకి వెళ్లకుంటే నష్టపోయేది జగన్, కెసిఆర్‌లు మాత్రమేనని గుర్తించాలి.

## మరికొందరు ఐఏఎస్, ఐపిఎస్‌ల బదిలీ

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ధాత్రి రెడ్డి

**అమరావతి,**

ఏపీలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవోగా ఏలూరు జేసీ ధాత్రి రెడ్డిని నియమించింది. ఫైబర్‌నెట్ ఎండీగా కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ, మౌలిక వసతులు, పెట్టు-బడుల శాఖ ఎండీగా పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్‌లను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐపీఎస్ రాహుల్ దేవ్ శర్మకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఎ-కై-÷-సజ్ అండ్ ప్రొహిబిషన్ డైరెక్టర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీగా అదనపు బాధ్యతలతో పాటు- డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్ కమిషనర్‌గా పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఎ-కై-÷-సజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో జారీ చేశారు.

## సంక్షేమం,అభివృద్ధి ఆగిపోయిందన్న హరీష్

**హైదరాబాద్,**

రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పూర్తిగా ఆగిపోయాయని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. బిల్లులు ఇవ్వట్లేదని ప్రైవేటు-ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ బందు చేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆపేయడంతో కాలేజీలు బందు అయిపోయాయని హరీష్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు వల్ల చాలా సమస్యలు మొదలయ్యాయని విమర్శించారు.

## మరో మూడ్రోజులు భారీ వర్షాలు

### వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్**

తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది.

## కొడంగల్‌లో సిఎం నివాసం ముట్టడికి యత్నం

**వికారాబాద్,**

వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన అంగన్వాడీ కార్యకర్తలు యత్నించారు. అయితే పోలీసులు అడ్డుకుని వీరిని అదుపులోకి తీసుకున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ జిల్లా నలుమూలల నుంచి 300 మంది అంగన్వాడీ కార్యకర్తలు.. సీఎం నివాసం ముట్టడి కోసం కొడంగల్ వచ్చారు. స్థానిక బస్టాండ్‌లో నిరసన తెలిపారు. అనంతరం సుమారు 40 మంది సీఎం ఇంటి ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

## మేధా పాఠశాల మూసివేత

### సమాచారం తెలియక తల్లిదండ్రుల ఆందోళన

**హైదరాబాద్,**

అల్ప్రాజోలం తయారీ కేసులో సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని మేధా పాఠశాలను అధికారులు ఆదివారం సీజ్ చేశారు. ఈ సమాచారం తెలియక సోమవారం విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి పాఠశాలకు వచ్చారు. పాఠశాల సీజ్ అయినట్లు- కనీసం సమాచారం కూడా ఇవ్వలేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. టీసీ ఇస్తే ఇతర పాఠశాలలో చేర్పించుకుంటామని తెలిపారు. పాఠశాలలో మత్తు పదార్థాలు తయారు చేయడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు ప్రత్యామ్నాయ మార్గం చూపించాలని కోరారు. ఇప్పటికే పాఠశాలకు 70 శాతం ఫీజులు చెల్లించినట్లు- వెల్లడించారు. ప్రస్తుతం విద్యార్థుల భవితవ్యం అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మలేల జయప్రకాశ్‌గౌడ్(39) హైదరాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి సాయికాలనీలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతంలో మేధా పేరుతో పాఠశాల నిర్వహిస్తున్నాడు. డబ్బు సంపాదించాలనే ఆశతో అల్ప్రాజోలం తయారీ దందాకు తెరలేపాడు. తయారీ ఫార్ములాను గురువారెడ్డి అనే వ్యక్తి ఇచ్చాడు. స్కూలు రెండో అంతస్తులోని రెండు గదుల్లో పరికరాల సాయంతో తయారుచేసి, మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని వివిధ ప్రాంతాల్లోని కల్లు దుకాణాలకు సరఫరా చేస్తున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఈగల్ బృందం శనివారం ఆకస్మిక తనిఖీలు చేసింది. జయప్రకాశ్‌గౌడ్, అతడికి సహకరిస్తున్న బోయిన్‌పల్లికి చెందిన పెంటమోల్ ఉదయ్ సాయి(23), గౌ-టె- మురళి(23)లను అదుపులోకి తీసుకుంది. ఆదివారం అధికారులు పాఠశాలను సీజ్ చేశారు.

## ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీ

### ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్**

ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూరు మండలంలోని కొత్తమొల్గర సమీపంలో గురువారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలానికి చెందిన ముగ్గురు ప్రయాణికులు ఆటోలో భూత్పూర్ వైపు వెళ్తున్నారు. ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ కొత్త మొల్గర సమీపంలో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో గట్టుకాడిపల్లి గ్రామానికి చెందిన సంపల్లి వంశీ (24), హైదరాబాద్‌కు చెందిన నర్సింహారెడ్డి (57) ఘటనా స్థలంలోనే మృతి చెందారు. దొంతికుంట తాండకు చెందిన పాత్లవత్ సక్రి (34) తీవ్రగాయాలపాలవ్వడంతో జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో దసరా ఉత్సవాలు

### పీస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పిలుపు

**విజయవాడ,**

పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీకలని.. ఐక్యత, సోదరభావంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన శాంతి కమిటీ-సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రతి పండగనూ జరుపుకుంటున్నామని.. ఇదే స్ఫూర్తితో దసరా ఉత్సవాల విజయవంతానికి చేయిచేయి కలుపుదామని, జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని పేర్కొన్నారు. సోదరభావం, ఐక్యత సుస్థిర ప్రగతికి సోపానాలని.. ఈసారి దసరా ఉత్సవాలకు 15 లక్షల మందికి పైగా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చేందుకు అవకాశముందని.. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పటిష్ట ప్రణాళికతో ఏర్పాట్లు- చేస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భక్తులకు విజయవాడ పర్యటన మధురానుభూతులను మిగిల్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శాంతి కమిటీ- స్ఫూర్తికి అనుగుణంగా ముందడుగు వేద్దామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తిచేసే వారిపై పటిష్ట నిఘా ఉంటు-ందని.. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిభావంతో ప్రతి పండగనూ, ఉత్సవాలను జరుపుకుంటామని.. ఇలాంటి వాతావరణానికి ఇబ్బంది కలిగించాలని ప్రయత్నించే వారిపై డేగ కన్ను ఉంటు-ందని పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీ-వీలు, డ్రోన్లతో నిఘా.. ఇలా ప్రతివిషయంలోనూ ప్రత్యేక జాగ్రత్తలతో చర్యలు తీసుకుంటు-న్నామని వివరించారు. విజయవాడ శాంతియుత వాతావరణానికి ప్రతీక అని.. దసరా ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములమవుతామని వివిధ మతాల పెద్దలు పేర్కొన్నారు. తమనుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయన్నారు. బుడమేరు వరదల సమయంలో ఐక్యతా భావంతో బాధితులకు అండగా నిలిచామని.. ఇలాంటి స్ఫూర్తితోనే మున్ముందుకూడా అడుగులు వేస్తామన్నారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీసీపీ కేజీవీ సరిత, ఎండోమెంట్ ఏసీ ఎన్.షణ్ముగం, డీఎండబ్ల్యూ అబ్దుల్ రబ్బానీ, వివిధ మతాల పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## వైకాపా హయాంలో భారీ లిక్కర్ స్కామ్

### సిట్ విచారణ జరుగుతోంది
### త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు
### పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు
### మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

**అమరావతి**

వైకాపా ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. ఇందులో వందలకోట్లు దుర్వినియోగం జరిగిందని అన్నారు. బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైకాపా చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతోంది.. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని మంత్రి అన్నారు. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు- చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని చాలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మనం అమలు చేసే పాలసీని పక్క రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయి. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల చనిపోయినట్లుగా ఎక్కడా కేసు నమోదు కాలేదని కొల్లు రవీంద్ర తెలిపారు.

## యూరియా కొరతపై వైసిపి వాయిదా తీర్మానం

### మండలిలో చర్చకు పట్టుబట్టిన వైకాపా సభ్యులు
### గందరగోళం మధ్య పది నిముషాలు వాయిదా

**అమరావతి**

ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే వైసీపీ సభ్యుల ఆందోళనతో వాయిదా పడింది. సభ మొదలవగానే యూరియా కొరత, గిట్టుబాటు- ధరలపై వైసీపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. అయితే వైసీపీ వాయిదా తీర్మానాన్ని చైర్మన్ తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు సభలో నినాదాలు చేశారు. అయితే యూరియా, గిట్టు-బాటు- ధరలపై సమయం కేటాయించాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. చర్చకు తము రెడీ అంటూ సమాధానం ఇచ్చారు. ఎవరి ప్రభుత్వంలో ఏం చేశారు అనేది చర్చలో తేలుద్దామంటూ మంత్రి సవాల్ విసిరారు. యూరియా, పంటలకు గిట్టు-బాటు- ధరలపై బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే ఎన్ని గంటలు అయినా చర్చ చేయడానికి ప్రభుత్వం సిద్ధం అని అచ్చెన్న స్పష్టం చేశారు. అయితే మంత్రి సమాధానం చెప్పినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేస్తూ చైర్మన్ పోడియం వద్ద ఆందోళనకు దిగారు. యూరియా కొరత సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు. పంటలకు గిట్టు-బాటు- ధరలు లేవంటూ సిగ్గు సిగ్గు చైర్మన్ పోడియం దగ్గర నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు వైసీపీ సభ్యులు. అయితే వైసీపీ ఎమ్మెల్సీలకు టీ-డీపీ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వసతులు కల్పించక పోవడం సిగ్గు సిగ్గు అంటూ ప్రశ్న అడుగుతూ వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే. కాగా.. బీఏసీ సమావేశంలో సమయం కేటాయిస్తే చర్చించేందుకు తాము సిద్ధం అని మంత్రి చెబుతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలకు నచ్చచెప్పేందుకు చైర్మన్ ప్రయత్నించారు. అయినా వైసీపీ సభ్యులు నినాదాలు ఆపని పరిస్థితి. మరోవైపు సభలో వైసీపీ సభ్యుల నినాదాలకు పోటీగా టీడీపీ సభ్యులు కూడా నినాదాలు చేశారు. రైతు ద్రోహి జగన్ అంటూ కావలి గ్రీష్మా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సభలో పరిస్థితి గందరగోళంగా మారడంతో మండలి చైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

## అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట

పట్టా పేరుతో ప్లాట్లు కేటాయిస్తూ జివో జారీ

అమరావతి,

ఏపీ రాజధాని నగర నిర్మాణం కోసం అసైన్డ్ భూములు ఇచ్చిన రైతులకు ఊరట కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్‌లో అసైన్డ్ భూములు అప్పగించిన రైతులకు ఇచ్చే రిటర్నబుల్ ప్లాట్లను అసైన్డ్ కాకుండా పట్టా పేరుతో జారీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రిటర్నబుల్ ప్లాట్లలో అసైన్డ్ అని ఉండటంతో అవి అమ్ముడుపోవడం లేదని రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఇటీవల జరిగిన మంత్రివర్గం సమావేశంలో ఈ అంశంపై చర్చించిన సీఎం చంద్రబాబు.. రైతులందరికీ పట్టా పేరిట ప్లాట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో అవసరమైన మార్పులు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ జీవో జారీ చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# అంపైర్ మైదానాన్ని వీడాల్సి వచ్చింది

2025లో జరిగిన మ్యాచ్‌లో, పాకిస్తాన్ వికెట్ కీపర్ మహ్మద్ హారిస్ విసిరిన బంతి అంపైర్ రుచిర పల్లియగురుగే తలకు తగిలింది, వెంటనే వైద్య బృందం అక్కడికి చేరుకుంది. అంపైర్ మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్ ఒక గంట ఆలస్యంగా ప్రారంభమైంది, ఎందుకంటే హ్యాండ్‌షేక్ వివాదంపై %ుాజదీ% మ్యాచ్ రిఫరీతో అసంతృప్తిగా ఉంది. మ్యాచ్‌ను బహిష్కరించాలని అనుకుంది. కానీ చివరి నిమిషంలో గ్రౌండ్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో బంతి అంపైర్ తలకు తగిలినప్పుడు, కామెంటరీ చేస్తున్న పాకిస్తాన్ మాజీ క్రికెటర్ అసభ్యకరమైన




వ్యాఖ్యలు చేశాడు. ఈ ఘటన %ఖూాజు% ఇన్నింగ్స్ సమయంలో జరిగింది. పవర్ ప్లే చివరి ఓవర్లో పాకిస్తాన్ వికెట్ కీపర్ మహ్మద్ హారిస్ విసిరిన బంతి నేరుగా అంపైర్ తల వెనుక




భాగానికి తగిలింది, వెంటనే అతను తల వంచుకున్నాడు. పాకిస్తాన్ ఆటగాడు అతని దగ్గరకు చేరుకున్నాడు. వెంటనే వైద్య బృందాన్ని పిలవమని సైగ చేశాడు. పాకిస్తాన్ జట్టు ఫిజియో వచ్చారు, అతను కంకషన్ పరీక్ష చేశాడు, కాని ఆ తర్వాత అంపైర్ రుచిర పల్లియగురుగే మైదానాన్ని వీడాల్సి వచ్చింది.ఇది జరిగినప్పుడు, పాకిస్తాన్ మాజీ క్రికెటర్ వసీం అక్రమ్ కామెంటరీ చేస్తున్నాడు. అతను, "నేరుగా అంపైర్ తలకు బంతి తగిలింది, వాటే త్రో. బుల్స్ఐ." అని అన్నాడు. ఈ మాట అభిమానులకు ఏమాత్రం నచ్చలేదు. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోంది. చాలా మంది ప్రముఖ ఆటగాడు ఇలాంటి మాటలు వాడకూడదని భావిస్తున్నారు.టాస్ గెలిచిన %ఖూాజు% మొదట బౌలింగ్ ఎంచుకుంది. పాకిస్తాన్ ప్రారంభం పేలవంగా ఉంది. కానీ ఫఖర్ జమాన్ (50) అర్ధ సెంచరీ, షాహీన్ షా అఫ్రిది 29 పరుగులు చేయడంతో జట్టు 146 పరుగులు చేయగలిగింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో %ఖూాజు% జట్టు 105 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో పాకిస్తాన్ గ్రూప్ %ూా% నుంచి సూపర్-4 కి వెళ్ళే రెండో జట్టుగా నిలిచింది, దీనికి ముందు టీమ్ ఇండియా తన స్థానాన్ని ఖరారు చేసుకుంది. భారత్ %జం% పాకిస్తాన్ సూపర్-4 మ్యాచ్ సెప్టెంబర్ 21 న జరుగుతుంది.

# ఐసీసీ నెం.1 బౌలర్ గా నిలిచిన వరుణ్ చక్రవర్తి

భారత ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తానం ఆసక్తికరంగా సాగింది. నాలుగేళ్ల కిందట యూఏఈలో జరిగిన టీ20 ప్రపంచకప్ 2021 మ్యాచ్ లో పాకిస్థాన్ చేతిలో ఘోర ప్రదర్శన చేసి జట్టు నుంచి ఉద్వాసనకు గురైన వరుణ్.. ఆ తర్వాత మూడేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ కు ఆడలేకపోయాడు. అయితే గత ఏడాది నవంబర్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి సత్తా చాటుతున్నాడు. కేవలం పది నెలల్లోనే ఈ ఫార్మాట్లో నెం.1 స్తానాన్ని దక్కించుకున్నాడు. తాజా ఐసీసీ టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్ లో తను నెంబర్ వన్ పొజిషన్ కు చేరుకున్నాడు. దీంతో ఈ ఘనత సాధించి మూడో భారత బౌలర్ గా రికార్డులకెక్కాడు. గతంలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ మాత్రమే ఈ శిఖర స్తానాన్ని చేరుకుని, చరిత్ర సృష్టించారు. తాజాగా ఆ జాబితాలోకి వరుణ్ చేరుకోవడం పట్ల భారత అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.నిజానికి 2021 ప్రపంచకప్ లో తొలిసారి పాక్ చేతిలో ఇండియా ఓడిపోయింది. ఆ మ్యాచ్ లో ఏకంగా పది వికెట్ల తేడాతో ఇండియా పరాజయం పాలై, ఆ తర్వాత ఏకంగా టోర్నీ నుంచే లీగ్ దశలో నిష్క్రమించింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ చేసిన వరుణ్ పై చాలా విమర్శలు వచ్చాయి. మిస్టరీ స్పిన్నర్ గా బరిలోకి దిగిన వరుణ్ ను పాక్ ప్లేయర్లు అలవోకగా ఎదుర్కొన్నారు. దీంతో తన కంటే తమ గల్లీ బౌలర్లు బాగా బౌలింగ్ చేస్తారని, తను మిస్టరీ స్పిన్నర్ అనడం జోక్ గా ఉందని పలువురు పాక్ మాజీ లు వేళాకోళం చేశారు. అయితే అప్పటి అవమానం నుంచి బౌన్స్ బ్యాక్ అయిన వరుణ్.. సైలెంట్ గా సత్తా చాటాడు. గతేడాది నవంబర్ లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్ లో వరుణ్ ఆకట్టుకున్నాడు. అద్భుతమైన ఆటతీరుతో ఆ సిరీస్ లో మెరిశాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్ తో జరిగిన టీ20ల్లోనూ సత్తా చాటాడు. ఫైవ్ వికెట్ హాల్ ప్రదర్శన తోనూ తన సత్తా చాటాడు. ఆ తర్వాత ఏకంగా వన్డే జట్టులోకి వచ్చి, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత జట్టులో సభ్యునిగా కీలకంగా మారాడు. ఈ క్రమంలో టీ20, వన్డే జట్టులో తన స్తానాన్ని పదిలం చేసుకున్నాడు. తాజాగా యూఏఈలోనే జరుగుతున్న ఆసియా కప్ లో తొలి రెండు మ్యాచ్ ల్లో రెండు వికెట్లు తీసి, నెం.1 బౌలర్ హెూదాను దక్కించుకున్నాడు. నాడు యూఏఈలో హ్యూమిలేషన్ కు గురైన వరుణ్.. తాజాగా అదే గడ్డపై అటు చాంపియన్స్ ట్రోఫీ, ఇటు నెం.1 బౌలర్ కిరీటాలను ధరించాడు. రాబోయే రోజుల్లో టీమిండియా ఆడే మూడు ఫార్మాట్లలోనూ తను సభ్యునిగా కావాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

# యూఏఈపై పాక్ ఘన విజయం

## గ్రూపు-ఏ నుంచి సూపర్-4కి చేరిన రెండో జట్టు

ఆసియా కప్ సూపర్-4లోకి పాకిస్తాన్ దూసుకెళ్లింది. బుధవారం ఆతిథ్య యూఏఈతో జరిగిన మ్యాచ్ లో 41 పరుగులతో ఘన విజయం సాధించింది. మ్యాచ్ ను బాయ్ కాట్ చేస్తామంటూ పలు హెచ్చరికల మధ్య కాస్త లేట్ గా ఈ మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాక్.. షరమాములుగానే బ్యాటింగ్ వైఫల్యం కనిపించింది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 146 పరుగులు చేసింది. వన్ డౌన్ బ్యాటర్ ఫఖార్ జమాన్ సూపర్బ్ ఫిఫ్టీ (36 బంతుల్లో 50, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో జునైద్ సిద్దిఖీ నాలుగు వికెట్లతో పాక్ బ్యాటింగ్ ను వణికించాడు. అనంతరం ఛేజింగ్ లో 17.4 ఓవర్లలోనే




105 పరుగులకు యూఏఈ ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ చోప్రా (35) టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో షాషిన్ షా ఆఫ్రిదీ, హారీస్ రౌఫ్, అబ్రార్ అహ్మద్ లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఈ విజయంతో గ్రూపులో రెండేసి విజయాలతో భారత్ తోపాటు పాక్ కూడా సూపర్-4కు చేరుకుంది. ఒమన్ ఇప్పటికే నాకౌట్ అవగా, తాజాగా యూఏఈ కూడా ఇంటిముఖం పట్టింది. దీంతో గ్రూప్-ఏ నుంచి సూపర్-4కి చేరే జట్లు ఖరరవగా, గురువారం ఆఫ్ఘానిస్తాన్, శ్రీలంక జట్ల మధ్య జరిగే మ్యాచ్ తో గ్రూప్-బిలో సూపర్-4కు చేరే జట్లపై స్పష్టత




వస్తుంది. బౌలింగ్ కు అనుకూలమైన పిచ్ పై టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన పాక్ కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగలింది. టోర్నీలో వరుసగా మూడో మ్యాచ్ లోనూ ఓపెనర్ సయూమ్ అయూబ్ డకౌటయ్యాడు. మరో ఓపెనర్ షాహిబ్ జాదా ఫర్హాన్ (5) కూడా తర్వగా పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ఫఖార్, కెప్టెన్ సల్మాన్ ఆఘా (20) తో కలిసి ఇన్నింగ్స్ ను నిర్మించాడు. దూకుడుగా ఆడిన జమాన్.. 35 బంతుల్లోనే ఫిఫ్టీ చేశాడు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక పాక్ ఇన్నింగ్స్ గతి తప్పింది. వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి, కష్టాల్లో పడింది. చివర్లో మమ్మద్ హరీస్ (18), షాహిన్ ఆఫ్రిది (29 నాటౌట్) బ్యాట్ ఝుళిపించడంతో పాక్ సవాలు విసరగలిగే స్కోరును సాధించింది. మిగతా బౌలర్లలో సమర్జిత్ సింగ్ మూడు వికెట్లు తీశాడు. పాక్ పై ఇప్పటికే రెండు విజయాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న యూఏఈ.. ఛేజింగ్ ను ఆత్మ విశ్వాసంతో ప్రారంభించింది. ఓపెనర్లు అలీషన్ షర్ఫు (12), కెప్టెన్ మహ్మద్ వసీమ్ (14) మంచి ఆరంభాన్నే ఇచ్చారు. అయితే వీరిద్దరూ ఔటయ్యాక, చోప్రాతోపాటు ధ్రువ్ పరాశర్ (20) కాస్త పోరాడారు. అయితే కీలక సమయాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీయడంతో టార్గెట్ కు చాలా దూరంలోనే యూఏఈ ఆగిపోయింది. దీంతో టోర్నీలో రెండో విజయంతో తర్వాత దశకు పాక్ అర్హత సాధించింది.




# ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న శ్రేయాస్ అయ్యర్


టీమిండియాలో తిరిగి స్థానం సంపాదించుకోవడానికి ప్రయత్నిస్తున్న బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ కోల్పోయి కష్టాలు పడుతున్నాడు. లక్నోలో ఆస్ట్రేలియా-ఎతో జరిగిన మొదటి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా-ఎ కెప్టెన్ అయిన శ్రేయాస్ అయ్యర్ మళ్లీ జట్టును నిరాశపరిచాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ కోరీ రోచిచియోలీ బౌలింగ్‌లో కేవలం 13 బంతుల్లోనే 8 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా దులీప్ ట్రోఫీలో అతను పెద్దగా రాణించలేకపోయాడు.శ్రేయాస్ అయ్యర్ గత మూడు ఇన్నింగ్స్‌లలో పెద్దగా స్కోర్ చేయలేకపోయాడు. దులీప్ ట్రోఫీ 2025లో సెంట్రల్ జోన్‌పై వెస్ట్ జోన్ తరపున ఆడుతూ,



మొదటి ఇన్నింగ్స్‌లో 25 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 12 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. ఈ నిరాశాజనకమైన ఫామ్ ఆస్ట్రేలియా-ఎతో మ్యాచ్‌లోనూ కొనసాగింది. ఇది అతని టీమిండియాలో స్థానంపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. అయ్యర్ విఫలమైనప్పటికీ..




ఇండియా-ఎ జట్టులోని నలుగురు బ్యాట్స్‌మెన్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచారు. వారు హాఫ్ సెంచరీ సాధించి జట్టుకు బలమైన పునాది వేశారు. వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ నారాయణ్ జగదీషన్ 113 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 64 పరుగులు చేశాడు. ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసి, జట్టుకు మంచి ఆరంభం ఇచ్చాడు. సాయి సుదర్శన్ 124 బంతుల్లో 10 ఫోర్ల సహాయంతో 73 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురేల్ కూడా హాఫ్ సెంచరీలు పూర్తి చేసి క్రీజులో నిలిచారు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో ఇండియా-ఎ జట్టు స్కోర్ 400 పరుగుల దగ్గరకు చేరుకుంది. మ్యాచ్ జరిగే సమయానికి, భారత్ 4 వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా-ఎ బ్యాట్స్‌మెన్లు ఆధిపత్యం కనబరిచారు. వారు 6 వికెట్ల నష్టానికి 532 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ చేశారు. వారి జట్టులోని ఇద్దరు బ్యాట్స్‌మెన్లు సెంచరీలు సాధించారు. అయినప్పటికీ, ఇండియా-ఎ బ్యాట్స్‌మెన్లు కూడా ధీటుగా బదులిచ్చారు.. కానీ శ్రేయాస్ అయ్యర్ ఫామ్ మాత్రం భారత జట్టుకు ఆందోళన కలిగించే విషయం.



# కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం





**వలిగొండ సెప్టెంబర్ 19 అక్షరకలం:**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రైతు వేదికలో శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం ఇటీవల అనారోగ్య బారిన పడిన బాధితులకు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల వివాహానికి కుటుంబ సభ్యులు తీవ్రంగా శ్రమిస్తారని,వారికి బాసటగా ఉండేందుకే ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆదుకుంటున్నట్లు చెప్పారు.ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి,తహశీల్దార్ దశరథ, మండల పట్టణ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,కంకల కిష్టయ్య, మాజీ ఎంపీపీ నూతి రమేష్,గరిసే రవి,బాతరాజు బాల నరసింహ బోళ్ల శ్రీనివాస్,బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న,కొండూరు భాస్కర్,అయిటిపాముల రవీందర్,ఉలిపే మల్లేశం, మైసోళ్ళ ప్రవీణ్,ఎమ్మె లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లాలో ఇందిరమ్మ ఇంటి కోసం 10 వేల రూపాయలు డిమాండ్ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పాల్వాయి సత్తయ్య.

**ఏ పాల్వాయి సత్తయ్య పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. తక్షణమే ఇందిరమ్మ కమిటీ నుండి తొలగించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట అక్షర కలం సెప్టెంబర్ 19**

సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, పోలుమల్ల గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న పాల్వాయి సత్తయ్య ఇదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారు కొండ లింగన్న నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు గాను 10000 రూపాయలు డిమాండ్ చేసినట్లు రుజువు కావడంతో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పాల్వాయి సత్తయ్య పై మద్దిరాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమే కాకుండా, ఇందిరమ్మ కమిటీ నుండి తక్షణమే తొలగించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్దిరాల మండలం, పోలుమల్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారు కొండా లింగన్న భార్య కొండా రమణ పేరుపై ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన పాల్వాయి సత్తయ్య తనకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పేర్కొంటూ కొండా లింగన్న టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండికి ఫిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు ఈ విషయంపై ఈ నెల 16 న సూర్యాపేట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి పోలుమల్ల గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో పాల్వాయి సత్తయ్యను , అలాగే ఇందిరమ్మ గృహ లబ్ధిదారు కొండ లింగన్న, భార్య కొండా రమణ సమక్షంలో విచారించడం జరిగిందని, ఈ విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన పాల్వాయి సత్తయ్య కొండా లింగన్న నుండి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం పదివేల రూపాయలు డబ్బు డిమాండ్ చేశారని నిర్ధారణ అయినట్లు కలెక్టర్ తెలిపారు. కొండా లింగన్న దంపతులు ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు పూర్తి అర్హత ఉన్నప్ప టికీ డబ్బులు ఇవ్వని కారణంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా నుండి పేరు తొలగించినట్లు నిర్ధారణ కావడంతో పాల్వాయి సత్తయ్య పై మద్దిరాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమే కాకుండా తక్షణమే, ఇందిరమ్మ కమిటీ నుండి సత్తయ్యను తొలగించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# మరో వివాదానికి తెరలేపిన కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా

**న్యూఢిల్లీ,**

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో కొత్త వివాదానికి తెరలేపారు. ఇటీవల దాయాది దేశంలో పర్యటించిన ఆయన.. పాకిస్థాన్ పర్యటనలో తనకు సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపాయి. పాకిస్థాన్ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సానుకూల వైఖరి కనబరుస్తుందని బీజేపీ విమర్శించింది. తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా.. పొరుగుదేశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌లతో సంబంధాలు మెరుగుపర్చుకోవడానికి భారత్ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల్లో పర్యటించినప్పుడు తన వ్యక్తిగత అనుభవాలను గురించి ఆయన పంచుకున్నారు. 'నేను పాకిస్థాన్‌కు వెళ్లాను. కచ్చితంగా ఈ విషయం మీకు చెప్పాలి. అక్కడ నేను సొంత ఇంట్లో ఉన్నట్టు అనుభూతి చెందాను. నేను బంగ్లాదేశ్‌కు వెళ్లాను. నేపాల్‌కు వెళ్లాను. అక్కడ కూడా ఇంట్లో ఉన్న అనుభూతే కలిగింది' అని వ్యాఖ్యానించారు. భారత ప్రజల జీన్స్, ఆయా దేశాల ప్రజల జీన్స్ ఒకటేనని, ఈ అన్ని దేశాల మధ్య దగ్గరి సంబంధాల కోసం సాంస్కృతిక సారూప్యతలు కూడా ఉన్నాయని సామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే ఉగ్రవాదం, హింస లాంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అంగీకరించారు. అయితే పాకిస్థాన్‌ను పొగుడుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా తప్పుపడుతోంది. ఇందులో ఆశ్చర్యమేమీ లేదని కాంగ్రెస్ మొదటి నుంచి పాకిస్థాన్‌పట్ల సానుకూల వైఖరే కనబరుస్తోందని విమర్శించింది.

# ఒక బస్తా యూరియా కోసం రైతులు మధ్య రాత్రి నుండి పడిగాపులు

## అన్నదాతని పట్టించుకోని ప్రభుత్వాలు అధికారులు

## సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

**సెప్టెంబర్ 19 అక్షర కలం :**




ఈరోజు శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో అగ్రోస్ రైతు సేవా కేంద్రం గోదాం దగ్గర రైతులతో సిపిఎం నిరసన చేపట్టడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలవడంతో నెల రోజులు కావస్తున్న ఎరువులు అందుబాటులో లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు యూరియా కోసం అర్ధమ రాత్రి రెండు గంటల నుంచి క్యూ లైన్ లలో నిలబడి నిద్రాహారాలు మాని ఆకలిని తట్టుకొని ఈరోజు రైతన్న లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తారే తప్ప రైతన్నల కూడు పట్టదని ఆయన అన్నారు ప్రభుత్వాలు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్టాక్ తెచ్చిపెడుతున్నమని చెబుతూ ఇప్పటి వరకు ఈ కొరతను తీర్చలేదని ఆయన అన్నారు యూరియా కొత్త తీవ్రంగా ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రాష్ట్రానికి తొమ్మిది మెట్రో టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు కేవలం ఐదు మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందని ఆయన తెలియజేశారు అన్నదాతల కోసం ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు ఇక్కడున్న అగ్రికల్చర్ ఆఫీసర్స్ టోకెన్ సిస్టంతో ఒక రైతుకు ఒక టోకెన్ ఇవ్వడంతో రెండు ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 5 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 10 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా ఇస్తున్నారు ఎటు సరిపోని స్థితిలో పంటలు నష్టపోయే పరిస్థితి అన్నదాతలకు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రైతుల గోడిని పట్టించుకోవాలని సరిపడా ఎరువులు అడిగిన రైతులందరికీ ఇవ్వాలని దళారు వ్యవస్థను నివారించాలని ప్రతి షాపులో యూరియా అందుబాటులో తక్కువ ధరలకు దొరికే విధంగా ఉండాలని ఆయన అన్నారు లేని ఎడల సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని రైతులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు నక్కనబోయిన నరసింహ బండి రవి వెంకటయ్య నల్లపు నాగరాజు మేకల చంద్రయ్య దండిగా వీరయ్య ఆకులపల్లి వెంకటయ్య అంకుల్ అమ్మ సైదమ్మ రాములమ్మ ఎల్లమ్మ అలివేలు నాగరాజు పరమేష్ వేలాద్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

## కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు

## ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం

## కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి

## కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు

## మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు

## సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్

**న్యూఢిల్లీ,**


స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళు తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ–ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై



ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ



చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014–19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు– కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు– లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. –టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు– రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు– చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ– ఏర్పాటు– చేస్తాం. హైదరాబాద్–బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ– అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ–, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు– న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.






# సెప్టెంబర్ సినిమాలకు కలసి వచ్చింది

## కిష్కింధపురి సక్సెస్ మీట్‌లో అనిల్ రావిపూడి

ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు- హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు- కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి- చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు చూస్తారని బాబీ నమ్మకంగా చెప్పారు.తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం. ఒక బ్రదర్‌గా ఆయన ఎప్పుడూ నాకు తోడున్నారని సాయి శ్రీనివాస్ తెలిపారు.








# కల్కి-2 నుంచి తప్పకున్న దీపిక

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' పార్ట్-2 నుంచి దీపక తప్పుకున్నారు. గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు- ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది. 'కల్కి' సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో భాగస్వామి కాలేకపోయింది.

# ఓజి నుంచి ప్రకాశ్రాజ్ పోస్టర్ విడుదల

పవన్ కల్యాణ్ హీరోగా 'ఓజీ' సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఓ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ పాత్రను పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్రంలో ఆయన 'సత్య దాదా' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రకాశ్ రాజ్ సీరియస్ లుక్‌లో కనిపించారు. పోస్టర్ ఆధారంగా ఆయన పాత్ర కీలకమని అర్థమవుతోంది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా 'ఓజీ' రూపొందుతోంది. ఇందులో పవన్ ఇప్పటి వరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.






# కుటుంబ గొడవలతో మౌనంగా ఉన్నా

## దక్ష ప్రమోషన్‌లో వెల్లడించిన మంచు లక్ష్మి

ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబుతో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం 'దక్ష' 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు. మిరాయ్' విజయాన్ని నేను కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనందిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరుకోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుంటాను.. కానీ, కష్టానికి ప్రతిఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరుకోను. ఎందుకంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటాయో నాకు తెలుసు. ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. 'మిరాయ్' సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసినప్పుడు కూడా మనోజ్‌కు చెప్పానని అన్నారు. ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపోతారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు- రాసుకునే రోజులివి. అలాంటప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపించింది.

# కిస్ మూవీ ట్రైలర్ విడుదల

తమిళ నటుడు కవిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'కిస్'. 'దాదా' సినిమాతో మంచి హిట్ అందుకున్న కవిన్.. ఈ రొమాంటిక్ కామెడీ చిత్రంలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ కృష్ణన్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. రోమియో పిక్చర్స్ బ్యానర్‌పై రాహుల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా, సినిమా నుంచి తాజాగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇందులో కవిన్.. ప్రేమ, ముద్దు అంటే అస్సలు ఇష్టపడని యువకుడి పాత్రలో కనిపిస్తున్నారు. గతంలో జరిగిన సంఘటనల కారణంగా ప్రేమపై నెగిటివ్ భావాలు ఏర్పడిన అతడి జీవితంలోకి 'ప్రీతి' అనే అమ్మాయి ప్రవేశించిన తర్వాత ఎలాంటి మార్పులు జరిగాయి? అన్నదే ఈ సినిమా ప్రధాన కథాంశం.ఈ చిత్రం తెలుగు, తమిళంతో పాటు- హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.



## డ్రగ్స్, మత్తు పదార్ధాలకి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి.



భారతదేశ ప్రధానమంత్రి గౌరవ మాన్యశ్రీ నరేంద్రమోడీ గారి పుట్టినరోజు సందర్భంగా "సేవా పక్వాడా" ఉత్సవాల్లో భాగంగా %దీజేపీ% నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఆధ్వర్యంలో నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకి డ్రగ్స్,మత్తుపదార్ధాలు మరియు క్రమశిక్షణ అనే అంశాల మీద వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా గారు మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్,మత్తు పదార్ధాలకి దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామజిక బాధ్యతభావం పెంపొందించిండమే ఈ పోటీల ప్రధాన ఉద్యేశ్యం, యువతలో వికసిత్ భారత్ భావనను మలుపుతిప్పేలా సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ కార్యక్రమాలు తొడ్పాడుతాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహనరావ్,నాయకులు పొలగోని నాగరాజు, నాంపల్లి శంకర్, మరేపాకుల శివ, నాంపల్లి శివ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**చిట్యాల, : అక్షర కలం ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని పెద్ద కాపర్తి గ్రామంలో నివాసం ఉంటున్న పెద్ద బోయిన రాజు శుక్రవారం రోజున ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చిట్యాల పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెద్ద కాపర్తి గ్రామంలో రామాయణంపేట కు చెందిన పెద్ద బోయిన రాజు (42) తన భార్య పెద్దకాపర్తి గ్రామంలో గత మూడు నెలలుగా ఒక ఇంటిని కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నారు రాజు అనే అతను మద్యానికి బానిసై ఏ పని చేయకుండా కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి అప్పులు తీర్చలేక బాధపడుతూ జీవితం పై విరక్తి కలిగి తాను కిరాయికి ఉంటున్న ఇంట్లో చీరతో ఉరి వేసుకొని చనిపోయాడని తెలియజేశారు మృతుడికి కుమారుడు ఉన్నాడని, మృతుడి భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చిట్యాల ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు.

## నాగార్జునసాగర్ డ్యాం నీటి సమాచారం...



**సెప్టెంబర్ 19 అక్షర కలం నాగార్జునసాగర్ :**

నాగార్జున సాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.30 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,089 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాలువ ద్వారా 8,896 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు నీటినీ , డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా 2,27,568 క్యూసెక్కుల నీటిని ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 2,81,753 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 2,81,753 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు .నాగార్జునసాగర్ డ్యాం 18 గేట్లు 5 ఫీట్లు ,6 గేట్లు 10 ఫీట్లు.. మొత్తం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీరు విడుదలవుతుంది.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ సెప్టెంబర్ 19 అక్షరకలం: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలను శుక్రవారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పాఠశాల తరగతి గదులు తిరిగి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలకు బస్సు సదుపాయం కల్పించాలని విద్యార్థులు కోరారు.స్కూల్ కిచన్ షెడ్, కంప్యూటర్ గది,బాయ్స్ టాయిలెట్స్ కావాలని విద్యార్థులు,టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాగా. సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ప్రతి రోజు ఉదయం,సాయంత్రం, వలిగొండ నుండి మోడల్ స్కూల్ వరకు బస్సు నడపాలని డిపో మేనేజర్ తో మాట్లాడారు.అనంతరం మోడల్ స్కూల్ వసతి గృహాన్ని తనిఖీ చేశారు.వసతి గృహాలలో ఉండే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,తహశీల్దార్ దశరథ,పాఠశాల ప్రిన్సిపాల్ రహిసున్నిసా బేగం,ఏఎన్ఎం స్వప్న,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి...





### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం

### 4 బృందాలు ఏర్పాటు

### ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**అక్షర కలం: ఖమ్మం ప్రతినిధి:**

సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని



కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యూ.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు.ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యూపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికెట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి

### సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు.సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ

**మంగపేట, సెప్టెంబర్ 19 ( అక్షర కలం ) :**

సెప్టెంబర్ 21 న తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవంకు సంబందించిన కర పత్రాలను తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల అధ్యక్షులు గుగ్గిళ్ల సురేశ్, ప్రధాన కార్యదర్శి జానపట్ల జయరాజు ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రాజుపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి దీకొండ కాంతారావు, సీనియర్ నాయకులు కర్రీ శ్యాంబాబు, బియ్యం శ్రీను, కర్రీ శ్రీను, నిమ్మగడ్డ ప్రవీణ్, మంచాల నాగేంద్రకుమార్, పూసల నరసింహరావు, గాదె శ్రీనివాస్ చారి, యాసం హరీష్, గంధం కిషోర్, వెంకటకృష్ణ, తెల సురేష్, బోడ ప్రసాద్, సందీప్, సామెల్, సిద్దు, మొద్దుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుడ్ బ్యా అగ్లీపై ఇళయారాజ కేసు కోర్టు ఆదేశాలతో నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగింపు

అగ్రకథానాయకుడు అజిత్ కుమార్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'ని నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించారు. ఈ సినిమా విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు దీన్ని తొలగించినట్లు నెట్‌ఫ్లిక్స్ పేర్కొంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో అజిత్ కుమార్ నటించిన చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. ఏప్రిల్‌లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్‌లో ఆదరణ సొంతం చేసుకున్న అనంతరం మే8న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. అయితే ఈ చిత్రంలో అనుమతి లేకుండా తన పాటలను ఉపయోగించారని ఆరోపిస్తూ ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కోర్టులో పిటిషన్ వేశారు. ఇది కాపీరైట్ చట్టానికి విరుద్ధమని, వాటిని తొలగించాలని, పాటలు ఉపయోగించినందుకు తగిన పరిహారం ఇవ్వాలని ఇళయరాజా కోరారు. దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఆయన పాటలను సినిమాలో ప్రదర్శించొద్దంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీ-వల ఈ వివాదంపై చిత్ర నిర్మాత రవి మీడియాతో మాట్లాడుతూ.. తాము విడుదలకు ముందే అన్ని పర్మిషన్లు తీసుకున్నట్లు చెప్పారు. నిబంధనలకు అనుగుణంగా పాటలను ఉపయోగించామన్నారు.

# భరోసా సెంటర్ సందర్శించి తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..



నల్లగొండ సెప్టెంబర్ 19 అక్షర కలం :

లైంగిక వేధింపులకు గురైన బాధిత బాలికలకు,మహిళలకు మహిళా భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ గారు అన్నారు.జిల్లా కేంద్రంలోని బరోసా సెంటర్ ను సందర్శించి కార్యాలయంలోని రికార్డ్స్ , సిబ్బంది నిర్వహిస్తున్న విధులు,పోక్సో అత్యాచారాలకు గురైన మహిళల,పిల్లల రక్షణ పట్ల తీసుకుంటున్న చర్యలు,వైద్య,మానసిక కౌన్సిలింగ్ నిర్వహణ,అవగాహన కార్యక్రమాల నిర్వహణలపై పని తీరును పరిశీలించి లైంగిక దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలనీ, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా దైర్యం కల్పించాలనీ అన్నారు. ఎప్పటికప్పుడు న్యాయ సహాయం, వైద్యం, మానసిక దైర్యం కల్పించాలి అని పోక్సో అత్యాచార కేసుల గురించి బాధితులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి పలు చూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ వేదింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యం పరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక దైర్యం, అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ, బాధితులకు మనోదైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీసు వుమెన్ అండ్ చెల్డ్ వెల్ఫేర్ అధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ గారు అన్నారు.ఎవరైనా లైంగిక వేదింపులపై దైర్యంగా పిర్యాధు చేయాలని కోరారు. మహిళల, బాలల రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, ఎవరైనా వేదింపులు, లైంగిక దాడులకు పాల్పడితే జైలు శిక్షలు తప్పవు అని ఎస్పీ గారు హెచ్చరించారు. పిల్లలపై లైంగిక దాడులు పోక్సో చట్టం కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయి అన్నారు. సాంకేతికత ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తును చేస్తున్నాము, ఇప్పటి వరకూ జిల్లాలో పోక్సో అత్యాచార కేసులలో 19 కేసుల్లో 20 మంది నిందితులకు శిక్షలు విధించడం జరిగిందని లైంగిక వేధింపులకు గురైన బాధిత కుటుంబానికి ఆర్థిక పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కరుణాకర్,బారోసా సెంటర్ %ూ×% అంజలి, షీ టీమ్స్ %ూ×% గౌస్, బారోసా సెంటర్ కో ఆర్డినేటర్ నళిని, మరియు సిబ్బంది ఉన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి... రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన




ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లతో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 డేటాతో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. సంబంధించి డెస్క్ వర్క్ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, డి.టి. అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి...

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

అక్షర కలం, సెప్టెంబర్ 19 సూర్యాపేట :

2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ . ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ- 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని






తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు .కేటగిరీ సి -2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి- 2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడుపులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్లో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు,ఈ ఆర్ ఓ లు (ఆర్డీఓలు)వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు, ఎలక్షన్ డి టి వేణు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన కమ్యూనిస్టుల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ

## -బిజెపితో ఎప్పటికైనా ప్రమాదమే

## -సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : దేశంలో రోజు రోజుకు కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పెరిగిన అవసరాలకు అనుగుణంగా జాతీయ మహాసభల్లో కార్యాచరణ రూపొందించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. పార్టీ - విస్తరణ, సైద్ధాంతిక అవగాహన, ప్రజా పోరాటాలే ఎజెండాగా మహాసభలు జరగనున్నాయన్నారు. శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్ లో జరిగిన ప్రజా సంఘాల సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ సిపిఐ 25వ జాతీయ మహాసభలు ఈనెల 21 -నుంచి 25 వరకు ఛండీఘర్లో జరగనున్నాయన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల్లో పార్టీ పరిస్థితులు, విస్తరణపై దృష్టి సారించాలని ఎజెండా రూపొందించడం జరిగిందన్నారు. యువతరానికి కమ్యూనిస్టు సిద్ధాంతం -పట్ల అవగాహన కలిగించేందుకు విస్తృతంగా సైద్ధాంతిక ప్రచారాన్ని నిర్వహించాలని దీనితో పాటే భారతదేశంలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులను కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుపోవాలని సిపిఐ భావిస్తుందని ఆయన తెలిపారు. 21వ తేదీన మొహాలీలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభతో సమావేశాలు ప్రారంభం కానున్నాయన్నారు. బిజెపితో దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించిందని, ప్రభుత్వ రంగాన్ని సైతం ప్రైవేటీకరిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తుందన్నారు. ముఖ్యంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే సంపద కొద్ది మంది చేతుల్లో పొగుపడుతుందని ఇది భవిష్యత్తులో దేశంలో అశాంతికి దారి తీస్తుందని హేమంతరావు తెలిపారు. ప్రజా పోరాటాలు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరించగలవని హేమంతరావు తెలిపారు. ఖమ్మంజిల్లా ప్రతినిధి వర్గం శనివారం సాయంత్రానికి మొహాలీ చేరుకుంటుందని ఈ జిల్లా నుంచి ఎనిమిది మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. యర్రాబాబు అధ్యక్షతన జరిగిన - సమావేశంలో జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 64,, 527 జీవోలను రద్దు చేయాలి

అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చర్ల అంబేద్కర్ సెంటర్ లో ధర్నా నిర్వహించి ర్యాలీగా వెళ్లి యం.ఆర్.ఓ, కార్యాలయాన్ని ముట్టడించి తాసిల్దార్ శ్రీనివాస్ కి కార్మికులతో కలిసి న్యూ డెమోక్రసీ నేత ముసలి సతీష్ వినతి పత్రం అందజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డైలీ వేజ్ అవుట్ సోర్స్ హాస్టల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న పది నెలల జీతాలను చెల్లించాలని ఈరోజు చర్ల మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ధర్నా నిర్వహించి అక్కడి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు కాలినడకన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చెయ్యడం జరిగింది అనంతరం ఎమ్మార్వో శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ అవుట్ సోర్స్ వర్కర్లకు గత పది నెలల నుండి జీతాలు రాక ఇంట్లో పూట గడవని పరిస్థితిలో రోడ్డున పడే పరిస్థితిలో పుస్తెల అమ్ముకొని జీతాల కోసం ఎదురుచూస్తున్నటువంటి పరిస్థితి హాస్టల్ కార్మికులకు ఏర్పడిందనీ ఆయన అన్నారు అట్లాగే డైలీ వేజ్ వర్కర్లకు ఆరు




నెలల నుంచి జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని మాయ మాటలు చెప్పి వాళ్లతోని ముప్పై సంవత్సరాలు ఎట్టి చాకిరీ చేపించుకుంటున్నారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవుట్సోర్స్ వర్కర్లకు పాత పద్ధతిని తీసేసి కొత్త పద్ధతిలో ఐదు వందల ఇరవై ఏడు జీవో తీసుకొచ్చి తొమ్మిది వేల రూపాయలు జీతం ఇచ్చి చేతులు దులుపుకుందామని చెప్పి చూస్తుందనీ ఆయన అన్నారు డైలీ వేజ్ వర్కర్లకు అరవై నాలుగు జీవో తీసుకొచ్చి కేవలం పదహారువేల రూపాయలు జీతం చెల్లించి మోసం చేయాలని చూస్తుందని ఆయన అన్నారు తక్షణమే ఔట్సోర్సింగ్ కార్మికుల పదహారు వేలజీతం చెల్లించి ఐదు వందల ఇరవై ఏడు జీవోను రద్దు చేయాలని అట్లాగే డైలీ వేజ్ వర్కర్ల జీవో అరవై నాలుగు రద్దు చేయాలని పాత పద్ధతి జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం నెలకు ఇరవై ఆరు వేల రెండు వందలు ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఉద్యోగ భద్రత కల్పించకుండా పాలకులు డ్రామాలు చేస్తున్నారని డి ఎ లు పిఎఫ్ లు ఇన్సూరెన్స్ లు పెరుగుతున్న మార్కెట్ రేట్లకి తగిన విధంగా జీతాలు పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్ల అందరిని ఐక్యం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో డైలీ వెజ్ కార్మికులు అవుట్ సోర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# గాన మాధురి కార్యక్రమంలో వరల్డ్ ఉమెన్ రైట్ , ఆల్ ఇండియా రిపోర్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వరంగల్ మహమ్మద్

## ఉస్మాన్ ను సన్మానం .

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నగరానికి చెందిన ఎస్ కె అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వర్తక సంఘ భవనంలో గాన మాధురి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరల్డ్ ఉమెన్ రైట్ , ఆల్ ఇండియా రిపోర్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వరంగల్ మహమ్మద్ ఉస్మాన్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయనను ఘనంగా శాలువతో సత్కరించారు . ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు నిర్వాహకులను అభినందించి ముందు ముందు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారని పేర్కొన్నారు . పలు సినీ మధుర గీతాలను గాయని గాయకులు ఎస్క . అంజాద్ పాషా, కె జనార్దన్ రావు , వి.మాలతీ నాయుడు , ఎండి.జాఫర్ , కీర్తన , ఎస్.ప్రకాష్ , కె శ్యాం లు ఆలపించి వచ్చిన ప్రేక్షకులను అలరించారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా జి.రవీందర్ వ్యవహరించారు .



# రాములవారిని దర్శించుకున్న టి.జి.ఈ.జె.ఎ.సి., కన్వీనర్ శ్రీనివాసరావు



అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి

నేడు రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టి జి ఈ జె ఎ సి కన్వీనర్, ఏలూరి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా భద్రాద్రి రామున్నీ దర్శించుకోవడం జరిగిందిఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వారికి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాద్రి రాముడునీ కుటుంబసమేతం గాదర్శించుకోవటం పూర్వజన్మ సుకృతమని తెలుపుతూ, ఉద్యోగస్తులు అందరూ కూడా ఒక తాటిపై నిలబడి వారి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, త్వరలో ఆశాజనకమైన వార్త ఉద్యోగుస్తులకి ప్రభుత్వం నుంచి వస్తుంది అని ఆశిస్తూ..ఆలయ ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరీ బాలకృష్ణతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు అదేవిధంగా భద్రాచలం తాసిల్దారు ధనియాల వెంకటేశ్వర రావు, నరసింహారావు ప్రసాద్ తదితరు ఉద్యోగస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ మెడికల్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: అల్లాడి పాల్ రాజ్



అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

స్థానిక ఆదర్శనగర్ కాలనీమాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ పాల్గొనిమాట్లాడుతూ ....భద్రాచలం పట్టణంలోని ప్రవేట్ మెడికల్ షాప్ (మందుల షాపు) ల్లో అర్థ రూపాయి కి అమ్మవలసిన టాబ్లెట్ ఐదు రూపాయలకు అమ్ముతున్నారని, దీన్ని అరికట్టే నాధుడే లేదని భద్రాచలంలోని మెడికల్ షాపులు సిండికేట్ గా మారి మెడికల్ దందా చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏజెన్సీలో ఉన్న పేద ప్రజల్ని దోచుకుంటూ పెద్దపెద్ద ఆఫీసర్ లకు తాయిలాలు ఇస్తూ నిరుపేదల మీద భారం మోపుతున్నారని అన్నారు. మెడికల్ మాఫియా పైన జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ మెడికల్ షాపులకు అక్రమ మార్గంలో లైసెన్స్ ఇప్పించి మెడికల్ దందాను ప్రోత్సహిస్తున్న సిండికేట్ వ్యవహారంపై ప్రభుత్వం దర్యాప్తు చేసి మెడికల్ షాప్ అక్రమ అధిక రేట్ల తగ్గింపు కు ఉన్నదా అధికారులు చొరవ చూపించాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాచలంలో అన్ని తానై మెడికల్ షాప్ లు నిర్వహిస్తున్న ఆ ఒక్కడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలసి ఈ మెడికల్ దందా పై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశీ, తుమ్మల రాణి,అల్లాడి జయ, ఎర్ర పోతుల నరసమ్మ,డేగల వెంకటమ్మ,దాసరి రమణ,దాసరి సామ్రాజ్యం, గొల్ల రమణమ్మ, గంగా భారతి, తుమ్మల విజయ,బట్టు లక్ష్మి ,బట్టు జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

## . గుండెపోటుతో మరణించిన "భూక్య కోటయ్యకు"- ఘనంగా పూలమాలలతో నివాళులర్పించిన "మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ" - పరామర్శించిన మాజీ సర్పంచులు..

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి మండలం మాణిక్యారం గుడి తండాకు చెందిన భూక్య కోటయ్య.(49.సంవత్సరాలు) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో శు క్రవారం మృతి చెందారు, కోటయ్య కు పవిత్రమైన ఆత్మకు శాంతి జరగాలని పేర్కొన్నారు పరామర్శించిన వారిలో.మాజీ సర్పంచులు కుర్సం సత్యనారాయణ, భూక్యా రంగారావు, భూక్య సైదా, ధారావత్ కిసాన్,. గ్రామ.పెద్దలు ఈసాల నాగేశ్వరరావు, కరపటి సీతారాములు, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ధారావత్, బద్దులాల్, ఈదర కోటేశ్వరావు, లక్ష్మయ్య, గన్యా, బిక్షం, భద్రయ్య, వెంకన్న. జాత ,ఫుల్ సింగ్ రాంబాబు, ప్రభాకర్, నాగు, కృష్ణ ప్రసాద్ లక్ష్మణ్ వారిని ఓదార్చి కుటుంబానికి ధైర్యం చెప్పారు, కోటయ్యకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఆదుకుంటామని గ్రామ పెద్దలు మనోధైర్యాన్ని నింపి కోటయ్య కి నివాళులర్పించారు.



# నల్గొండలో "ఐడియాథాన్" అవగాహన సమావేశం







నల్గొండ, అక్షర కలం సెప్టెంబర్ 19:

స్థానిక నాగార్జున ప్రభుత్వ కళాశాలలో "ఐడియాథాన్" కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టాస్క్ ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ బాలు ప్రవరాక్య గారు హాజరై, అక్టోబర్ చివరి వారంలో జరగబోయే ఐడ ి యాథాన్ కార్యక్రమం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు .ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. ఉప్పేందర్ గారు విద్యార్థులకు ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, చురుకైన పాత్ర పోషించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా టీఎస్కెసీ కోఆర్డినేటర్ మరియు ఐడియాథాన్ కన్వీనర్ డాక్టర్ ఎం. అనిల్ కుమార్ గారు విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపుని చ్చారు. అలాగే, మాజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్" శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. చివరి రోజు భాగంగా జరిగిన ముగింపు సమావేశంలో, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శిక్షణను పూర్తి చేసిన విద్యార్థులకు నుండి సర్టి ఫికేట్లు ప్రదానం చేయబడింది.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మునుస్వామి, డాక్టర్ బి. అనిల్ కుమార్, ఎస్.పీ. వెంకట్ రమణ, తౌసీఫ్ ఉత్సాహపరిచారు.

# అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ఏకకాలంలో జరగాలి

### తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి







హైదరాబాద్ అక్షర కలం సెప్టెంబర్ 19:

అభివృద్ధి చెందిన దేశాలు పర్యావరణ పరిరక్షణ వైపు మొగ్గు చూపుతుంటే, అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నాయని అయితే అన్ని దేశాలు అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలుగా ఏకకాలంలో జరిగేటట్టు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వేదికగా రెండు రోజులు పాటు 18, 19 తేదీల్లో జరుగుతున్న ఉద్యానరంగంపై పర్యావరణ మార్పులు అనే జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వచ్చే 20, 30 సంవత్సరాల పాటు కచ్చితంగా పర్యావరణ మార్పుల ప్రభావం ఉండనుందని అందుకు అనుగుణంగా పర్యావరణ నాణ్యతను కాపాడుకొని భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఆయన తెలిపారు. ఎర్త్ సమ్మిట్, ఈఎన్ఎఫ్సీసీ, %ఖచీజ్రూ% తదితర చట్టాలకు అనుగుణంగా దేశంలో ఉన్న 42 రకాల నియమాల అనుగుణంగా అందరూ ప్రవర్తించాలని ఆయన అన్నారు. పర్యావరణం మార్పులు ప్రపంచవ్యాప్తంగా వస్తున్నాయని అయితే వాటిని తట్టుకునే దీటైన కార్యక్రమాలు స్థానికంగానే రావాల్సి ఉంది. అందరూ కలిసికట్టుగా ఈ కర్తవ్యానికి ముందుకు సాగాలని ఆయన కోరారు. దేశంలోని ప్రతి పంటకు పర్యావరణ మార్పులు వాటి ప్రభావాన్ని తట్టుకునే అంశాలు, %జబశ్రీఅవతీఖఎఱశ్రీఓఎ% మ్యాపింగ్ చేయాలని, అలాగే వాతావరణ ఆధారిత ఉద్యాన, వ్యవసాయ సలహాలను రైతులందరికీ చేర్చేలా విస్తరణ సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండా రాజిరెడ్డి చెప్పారు.

## దీర్ఘకాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టిన -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సెప్టెంబర్ 19

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూభారతి చట్టం- 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం నుండి జిల్లాలోని నూతనకల్,మద్దిరాల మండలాల్లో పైలెట్ పద్ధతిన దీర్ఘకాల భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల వారీగా షెడ్యూల్ జారీ చేస్తామని ఆ ప్రకటనలో తెలిపారు.జిల్లాలో అనేక మంది రైతులు సాదా దస్తావేజులు,కాగితాల ద్వారా భూములను కొనుగోలు చేశారని, అలాగే సీలింగ్ పట్టాదారుల నుండి భూములు కొనుగోలు చేసి అప్పటినుండి అలాంటి భూములను నిరంతరం సాగు చేస్తూ సంబంధిత రెవెన్యూ రికార్డులలో అనుభవదారులుగా నమోదు అవుతూ వస్తున్నారని, అలాంటి వారికి శాశ్వతంగా సమస్యను పరిష్కరించి సాగు హక్కులను, చట్టబద్ధత కల్పించేందుకు భూ రికార్డులను సమగ్రంగా డిజిటలైజేషన్ చేసేందుకు భూ భారతి చట్టం- 2025 ప్రకారం సాదా దస్తావేజు భూములను రెగ్యులరైజేషన్ చేసి అర్హులైన రైతులకు డిజిటల్ పాస్ పుస్తకాలు జారీచేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో భూమిని సర్వే చేసే సమయంలో రైతులు సహకరించాలని కలెక్టర్ కోరారు.ప్రజలు భూమికి సంబంధించి ఏ సమస్యలు ఉన్నా సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సరైన దస్తావేజులతో సంప్రదించాలని తెలిపారు.




## పోషణ మాసం 2025 కార్యక్రమంలో భాగంగా 3వ రోజు అంగన్వాడి పిల్లల తండ్రులతో అనుబంధ ఆహార తయారు వంటకాల పోటీల నిర్వహణ కార్యక్రమం...

సూర్యాపేట సెప్టెంబర్ 19 అక్షర కలం :



శుక్రవారం సూర్యాపేట పట్టణం లోని ముత్యాలమ్మ గుడి వద్ద అంగన్వాడీ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారి దయానంద రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఎంత ప్రాముఖ్యమో, అది పిల్లల శారీరక, మానసిక, మేధస్సు అభివృద్ధికి ఏ విధంగా దోహదపడుతుందో తెలియజేస్తూ, పిల్లలు లోప పోషణకు గురికావడానికి కారణమయ్యేటువంటి అంశాలపై వివరంగా పిల్లల తండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతినెల అంగన్వాడీ కేంద్రంలో పెరుగుదల పర్యవేక్షణ లో భాగంగా నిర్వహించేటువంటి పిల్లల బరువులు మరియు ఎత్తులను సరిగా తూచి, వాటి ఆధారంగా తమ పిల్లల యొక్క పోషణస్థితిని అంగన్వాడి టీచర్ ద్వారా తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి తండ్రులతో పోషక ఆహారం ప్రతిజ్ఞలు చేయించారు.



# ఘనంగా పైడాకుల అశోక్ పుట్టినరోజు వేడుకలు




**మంగపేట, సెప్టెంబర్ 19 ( అక్షర కలం ) :**

కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రమైన మంగపేటలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పైడాకుల అశోక్ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు , అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సాగర్ భద్రత ను ఎస్ పి ఎఫ్ కు అప్పగించాలని కె ఆర్ ఎం బి చైర్మన్ కు వినతి పత్రం

**నాగార్జున సాగర్, అక్షర కలం, సెప్టెంబర్, 19 :**



నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రతను స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కు అప్పజెప్పాలని కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు చైర్మన్ బిపి పాండే కు నందికొండ మున్సిపాలిటీ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ హీరేకార్ రమేష్ జి వినతి పత్రం సమర్పించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన కె ఆర్ ఎం బి చైర్మన్ బి పి పాండే, కె ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్ లకు శుక్రవారం విజయ విహార్ వసతి గృహంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు పటిష్టమైన భద్రతను కల్పించారని సుమారు ఒక సంవత్సరం నుండి కేంద్ర సాయుధ బలగాలు భద్రత కల్పించుట పై చైర్మన్ ను కలిసి తక్షణమే విశాఖపట్నం బెటాలియన్ సి ఆర్ పి ఎఫ్ బలగాలను ఉపసంహరించాలని, తెలంగాణ ఎస్ పి ఎఫ్ బలగాలకు డ్యాం భద్రత అప్పజెప్పాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ జి చైర్మన్ పాండే కాళ్ళు మొక్కి ప్రాధేయపడ్డారు. దీనిపై కె ఆర్ ఎం బి చైర్మన్ సానుకూలంగా స్పందించి పూర్తి విచారణ చేసి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే ఆర్ ఎం బి సభ్యులు కేకే జాన్గిడ్, కె ఆర్ ఎం బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు సాగర్ డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం, ఏ ఈ కృష్ణయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట, సెప్టెంబర్ 19 ( అక్షర కలం ) :**

ఇటీవల మంగపేట ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన పొదిల్ల శ్రీనివాస్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇంచార్జి ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన పొదిల్ల శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు, జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయతుల్లా, నాయకులు జంగం భాను చందర్, చెట్టుపల్లి ముకుందాం, బసరికాని హరికృష్ణ, ఎడ్ల నరేష్, పల్లె శోభన్, ఎంపెల్లి వీరాస్వామి, మద్దెల ప్రవీణ్, మేడిద సతీష్, కస్పా ముకుందాం, బూర్గల సతీష్, మూగల చంటి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వోల్టేజ్ సమస్య లేకుండా కృషి చేస్తాం : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల : అక్షరకలం, ప్రతినిధి**

చిట్యాల పట్టణ పరిధిలో ఎలాంటి అంతరాయం లేకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో నూతనంగా మంజూరైన హండ్రెడ్ బై 100 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే పూర్తి చేసి అర్హులైన పేదలకు కేటాయిస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీలా నిర్మాణ పనులను చేపడతామని అన్నారు. పట్టణ కేంద్రంలోని బతుకమ్మ కుంటను పునర్నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రాన్ని అడ్డగోలుగా పాలన చేసి అప్పులు మిగిల్చిపోయారని, నేడు ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు.



ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరస య్యా, మాజీ జెడ్పిటిసి షేపురి యాదయ్య, వనమా వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ, ట్రాన్స్కో ఏడీఈ బాల్య నాయక్, ఏ.ఈ రవీందర్ రెడ్డి, నాయకులు కొసన%శీ% అశోక్, ఏర్పుల పరమేష్, ఇమ్మడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం





**అక్షర కలం సెప్టెంబర్ 19 నల్లగొండ:**

ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధ్యక్షతన శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత మే నెలలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో వంగమర్తి ముంపు ప్రాంతంలో సుమారు 8 లక్షలు ఇసుకను పూడిక తీత ద్వారా తీసుకొని ఇరిగేషన్ ప్రాజెక్టులకు, అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అయితే ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ ఇసుకను ఇప్పటివరకు వినియోగించుకోనందున దాన్ని సద్వినియోగం చేసుకునే విషయమై కమిటీ చర్చించి ఐదున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను రాష్ట్రంతో పాటు, జిల్లాలో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకునేలా నిర్ణయం తీసుకుంది .ఈ ఇసుకను టీజీ ఎండీసీకి బదలాయించడం ద్వారా టీజీఎండిసి నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, సాండ్ బజార్ కు కేటాయించేలా తీర్మానించారు. దీంతోపాటు జిల్లాలో మరో ఐదు ఇసుక రీచ్ ల ను గుర్తించి వాటి ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకను ఇచ్చేందుకు సమావేశం చర్చించింది. బ్రాహ్మణపల్లి తాండ, వావిల్ కోల్ రీచుల నుండి డిండి, చందంపేట, పెద్దవూర, పీఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరాకు తీర్మానించింది. కనగల్ మండలం ఎం. గౌరారం నుండి అనుముల, గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, కనగల్ మండలాలలోని ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనిచ్చేందుకు నిర్ణయించింది. వంగమర్తి ,చిత్తలూరు మూసి ఎగువ ప్రాంతం నుండి తీసిన ఇసుకను కేతేపల్లి ,కట్టంగూర్, నకిరేకల్ , మండలాలలో ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకనివ్వాలని నిర్ణయించారు. తాటికల్ లో గత ఫిబ్రవరిలోనే ఏర్పాటుచేసిన ఇసుకరీచ్ నుండి తక్షణమే ఇసుకను సరఫరా చేసేందుకు రెవెన్యూ, పోలీస్ ,మైన్స్ శాఖ సహకారంతో ఇసుకను సరపరాలు చేసేందుకు గాను సమావేశం అంగీకరించింది. చిట్యాల లో ఉన్న ఇసుక కొరతను తీర్చేందుకు వెంటనే అవసరమైన ఇసుకను సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకునేలా సమావేశం ఆమోదించింది. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మైన్స్ ఏ డి శామ్యూల్ జాకబ్, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, గ్రౌండ్ వాటర్, టి జి ఎం డి సి అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# నాగార్జునసాగర్ డ్యాం నీటి సమాచారం...



**అక్షర కలం, సెప్టెంబర్ 19 నల్గొండ :**

నాగార్జున సాగర్ డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.30 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,089 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 9,500 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాలువ ద్వారా 8,896 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2,400 క్యూసెక్కుల నీటిని, లోలేవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులు నీటినీ , డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా 2,27,568 క్యూసెక్కుల నీటిని ,నాగార్జునసాగర్ జలాశయానికి మొత్తం ఇన్ఫ్లో 2,81,753 క్యూసెక్కులు కాగా ,రిజర్వాయర్ నుండి మొత్తం 2,81,753 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు .నాగార్జునసాగర్ డ్యాం 18 గేట్లు 5 ఫీట్లు ,6 గేట్లు 10 ఫీట్లు.. మొత్తం 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీరు విడుదలవుతుంది.

# రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తిరుమలాయపాలెం మండల కేంద్రానికి చెందిన కొమ్ము ముత్తయ్య కూతురు ఆద్వితా నందనకు నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) లో అత్యవసర శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 2లక్షలకు ఎల్ ఓ సీ పత్రం మంజూరైంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ లోని తన నివాసం వద్ద బాధిత కుటుంబానికి.. ఎంపీ రామసహాయం అందజేశారు. ఇటీవల బాలిక తల్లిదండ్రులు ఎంపీని కలిసి..క్రానియల్ రీమోడలింగ్ ఆపరేషన్ చేయించాల్సి ఉందని, ఆర్థిక తోడ్పాటు అందించాల్సిందిగా విన్నవించగా వెంటనే స్పందించి ఈ మేరకు మంజూరు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెదడు ఎదుగుదలకు అనుకూలంగా తల ఆకృతి మార్పు కోసం జరిగే ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, ఆ చిన్నారి పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకోవాలని.. ఆకాంక్షించారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి




వలిగొండ సెప్టెంబర్ 19 అక్షరకలం:విద్యార్థులు చదువులతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీ,శే, పసల సంపత్ కుమార్ జ్ఞాపకర్థంతో నిర్వహించిన ఎస్జిఎఫ్ 69వ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని,గెలుపొందడానికి ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని,క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందని, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు.విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా క్రమశిక్షణ,జట్టు స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని,ఆటల్లో గొప్పగా రాణించి భవిష్యత్లో మంచి పేరును తీసుకురావాలని కోరారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించిన పసల విజయనంద్,తల్లిదండ్రులను కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగన్నాధరావు , ఎంపీడీవో జలంధర్ రెడ్డి, తాహాసిల్దార్ దశరథ,ఎంఈఓ భాస్కర్,పసల జ్యోతి విజయనంద్,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

# కల్లూరు, తల్లాడ మండలాల్లోపర్యటించిన కాంగ్రెస్ నేత దయానంద్..







**అక్షర కలం/ సత్తుపల్లి:**

తల్లాడ మండలం మరియు కల్లూరు మండలం లో పలు పరామర్శల కార్యక్రమం లో పాల్గొన్న...రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వేదికు తల్లాడ మండలం మరియు కల్లూరు మండలం తల్లాడ మండలం- మల్సూర్ తండా గ్రామం లో కీ “శే” లు మాలోతు నాగమణి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ...డాక్టర్ మట్టా దయానంద్ .. కల్లూరు మండలం- వాచ్య నాయక్ తండ గ్రామం లో కి “ శే “లు బానోత్ పెద్ద హుస్సేన్ దశ దీన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ......డాక్టర్ మట్టా దయానంద్ ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కల్లూరు పట్టణ , మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



అక్షర కలం
APTELRNI No. 2009/27246

## నాగార్జున ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ యన్ .కృష్ణ ప్రసాద్ గారు కి ఘన నివాళి




**అక్షర కలం ప్రతినిధి : సెప్టెంబర్ 19 నల్లగొండ:**

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా 25 సంవత్సరాలకుపైగా సేవలందించిన మాజీ ప్రిన్సిపాల్ యన్ కృష్ణ ప్రసాద్ గారు కళాశాలకు అటానమస్ హెూదా రావడానికి విశేష కృషి చేసి, తొలి అటానమస్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన హఠాన్మరణం విద్యా రంగానికి, ముఖ్యంగా నాగార్జున ప్రభుత్వ కళాశాలకు తీరని లోటు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా సముద్రాల ఉపేందర్ గారు, మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేసిన ఆయన కృషి స్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డా.పరంగి రవికుమార్,డా.అంతటి శ్రీనివాస్, డా.మునిస్వామి, డా.యమ్ శ్రీనివాస్ రెడ్డి, డా. జ్యోస్న , కె.శివరాణి,ఇంద్రకంటి చంద్రయ్య,వెంకటరమణ,దుర్గాప్రసాద్ తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని,విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు.

## భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ




**అక్షర కలం ప్రతినిధి, సెప్టెంబర్ 19 నల్లగొండ:**



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. స్వచ్ఛతయె సేవ - 2025 (స్వచోత్సవం) లో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని భారత ఆహార సంస్థ డివిజనల్ కార్యాలయం నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు స్వచ్ఛ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (క్యూ. సీ) డా. రాఘవేంద్ర సింగ్, సీనియర్ అధికారులు కేఎన్కే ప్రసాద్ , బిల్లా శ్రీనివాసరావు, సజిత్, రాము మరియు నిర్వాహకులు సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన నిడమనూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు...

**తిరుమలగిరి సాగర్ మండలం..**

తిరుమలగిరి సాగర్ మండలంలో గురువారం నాడు నిర్వహించిన మండల స్థాయి పోటీలలో నిడమనూరు మండలం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు(బాలికలు) ప్రతిభను చాటారు. డివిజన్ స్థాయి బాలికల అండర్ 17 విభాగంలో ఖో ఖో పోటీలలో రోహిణి ,నికిత , సోనీ కరుణ మొదటి బహుమతి సాధించారు. జిల్లా స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు రోహిణి ,కరుణ , సాయి అభిజ్ఞ , జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు చిన్నారి ఎంపికైంది. అంతకుముందు జరిగిన అండర్ 17 మండల స్థాయి కబడ్డీ పోటీలలో రెండవ బహుమతి సాధించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు.ఇందు(1ఇయర్ బై పి సి),కావ్య (9వ /బి ) ,శృతి (9వ /బి ), నందిని (9వ /బి ),హేమలత (9వ /బి ), చందన (9వ / బి ), వసంత (9వ /బి ). పోటీలలో గెలుపొందిన బాలికలకు జిల్లా మాజీ జెడ్పి కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి , తిరుమలగిరి సాగర్ ఎంఈఓ శ్రీను బహుమతులు అందజేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి విద్యార్థులను పి.ఈ.టి ఎం మహేశ్వరి , ఎం శ్రీదేవి లను అభినందించారు.





# ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**చివ్వేంల మండల కేంద్రం లో పర్యటించిన -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .**

**ఆరోగ్యవంతమైన మహిళ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.**

**సూర్యాపేట సెప్టెంబర్ 19 అక్షర కలం :**








శుక్రవారం ఆయన చివ్వేంల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం,మినీ గురుకుల పాఠశాలలను సందర్శించారు. పోషణ మాసం- 2025 కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు నిర్వహిస్తున్న మెన్స్ ట్రీమింగ్ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చివ్వేంల మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అధిక పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇంట్లో ఉన్న పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ప్రతిరోజు ఇచ్చేవిధంగా భర్తలకు, తండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి చెందే దశలో ఉంటుంది కాబట్టి మూడు నుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఏమి నేర్పిస్తే భవిష్యత్తు అంతా అదే గుర్తుంటుందని, నిర్లక్ష్యం చేయకుండా వారికి మంచి పోషక ఆహారం ఇస్తూ మంచి విషయాలు నేర్పించాలని సూచించారు. ఆర్ బి ఎస్ కే డాక్టర్లు పిల్లలకు ఆరోగ్య పరిక్షలు చేస్తున్నారా?ఎంతమంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారు?అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .అంగన్వాడి పిల్లలతో వారి పేర్లు, శరీర భాగాల పేర్లు, గ్రామం, జిల్లా పేర్ల గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహిస్తున్న స్వస్త్ నారీ -సుశక్త్ పరిహార్ అభియన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు ఎనిమియా సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడీల ద్వారా ప్రత్యేక పోషక ఆహారం అందే విధంగా చూడాలని సూచించారు. స్టాఫ్ హాజరు వివరాలు, ఏ యన్ సి రిజిస్టర్, మెడిసిన్స్ అదేవిధంగా హై రిస్క్ కేసెస్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ డి డి క్యాలెండరు పరిశీలించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే లా క్షేత్ర స్థాయి లో ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అనంతరం ట్రైబల్ వెల్ఫేర్ మినీ గురుకుల బాలికల పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థులను తెలుగు సబ్జెక్టు చదివించగా చక్కగా చదవడంతో పాటు, రైమ్స్ వచ్చా అని అడగగా ? అభినయంతో సహా రైమ్స్ పాడడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ బాగుంటుందా? భోజనం మంచిగా పెడుతున్నారా? అలాగే చదువు బాగా చెబుతున్నారా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ పరిశీలించారు. కిచెన్ షెడ్ పనులను దసరా సెలవులలోపు పూర్తి చేయాలని, అలాగే ప్రాంగణంలో నిర్మిస్తున్న హాస్టల్ భవనాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని, తరగతి గదులలో సీలింగ్ ఫ్యాన్లు, లైట్లు మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రకాష్ రావు, ఎంపీడీవో సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని,సిడిపిఓ శ్రీవాణి, గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఆర్ ఐ లు ప్రవంతి, శ్రీను,పంచాయతీ కార్యదర్శి విక్రమ్,సూపర్వైజర్ సునీత,అంగన్వాడీ టీచర్లు ఇందిర, యమున, ,తదితరులు పాల్గొన్నారు.

# "పోషణ మాసం" ఉత్సవాలను వినూత్నంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షర కలం, ప్రతినిధి సెప్టెంబర్ 19 నల్లగొండ:**



"పోషణ మాసం" పై శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతిరోజు వివిధ స్థాయిలలో పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమాలలో భాగంగా పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ నిర్వహించడం, పిల్లల లో లావు(ఒబేసిటీ) ఎక్కువ బరువును తగ్గించే ఆహారంపై అవగాహన కల్పించడం,పిల్లలకు పోషణ ఆహారంలో మగవారిని భాగస్వామ్యం చేయడం, స్థానిక వంటకాలను ప్రోత్సహించడం, పిల్లలు ఆడుకునేందుకు స్థానికంగా దొరికే చెక్క బొమ్మలు, కర్ర బొమ్మలు, మట్టితో తయారు చేసిన బొమ్మల వాడకం, వినియోగం, పౌష్టికాహార మిషన్ కింద వందరోజుల ప్రణాళికను రూపొందించడం, యోగ చేయడం, రక్తహీనత తగ్గించడం, గ్రామ ,వార్డు సభల నిర్వహణ, కిచెన్ గార్డెన్ల పెంపకం, కూరగాయల పెంపకం, పోషణ వాటికల నిర్మాణం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, హైజీన్, తాగునీరు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలపై వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ, డిఆర్డిఏ, వ్యవసాయ, రెవెన్యూ, హార్టికల్చర్, ఆర్డబ్ల్యూఎస్, స్వయం సహాయక మహిళా సంఘాలు, వివిధ స్వచ్ఛంద సంస్థలు, పంచాయతీ, మున్సిపాలిటీలు భాగస్వామ్యం కానున్నాయి. గత సంవత్సరం జిల్లాలోని దేవరకొండ తో పాటు, వివిధ ప్రాంతాలలో పోషణ మాసాన్ని వినూత్నంగా నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ సంవత్సరం సైతం పోషణ మాసం కింద వినూత్న కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఉపయోగపడేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రత్యేకించి సిడిపివోలు అంగన్వాడీలలో కిచెన్ గార్డెన్ ల పెంపకంపై దృష్టి సారించాలని, సొంత భవనాలు ఉన్న 625 అంగన్వాడీ కేంద్రాలలో కనీసం 425 కేంద్రాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని, ఇందుకు అవసరమైన మొక్కలను స్థానిక ఏపీఎంల ద్వారా తీసుకోవాలని, అవసరమైతే విత్తనాలను సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ప్రహరీలు లేని అంగన్వాడీలకు బయో కంచె ఏర్పాటు చేయాలన్నారు. పోషణ వాటికలను పెంచాలని, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కేంద్రాలకు భవనాల కై స్థలాలను గుర్తించాలని చెప్పారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో సిడిపివోలు ఒక రోజు పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో నిర్వహించే గ్రామైక్య సంఘాల సమావేశాలలో ఇతర శాఖల తో పాటు, ఐసిడిఎస్, అంగన్వాడి కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలని ,అన్ని అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్లు ఉండేలా చూడాలని, ఈ సమావేశాలలో ఆర్ బి ఎస్ కె ల గురించి మాట్లాడలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పోషణ మాసం సందర్భంగా పిల్లలకు నిర్వహించే పరీక్షలు, తదిత అంశాలపై వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కిచెన్ గార్డెన్లలో పెంచే కూరగాయలు, మొక్కలపై అవగాహన కల్పించారు. నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు తమ శాఖ తరపున సహకరిస్తామని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కు అవసరమైన కిచెన్ గార్డెన్ ల పెంపకం తదితరు అంశాలపై డిఆర్డిఏ ద్వారా సహకార అందిస్తామని డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తెలుపగా, మహిళా సిస్ సంక్షేమ శాఖ జిల్లా



అధికారి కృష్ణవేణి పోషణ మాసం ప్రాధాన్యతను ,రోజువారి నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్ ను సమావేశానికి తెలియజేశారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలను ఆమె సమావేశానికి వెల్లడించారు. ఈ సందర్భంగా పోషణ మాసం పై రొపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి,సిడిపివోలు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955